

# కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 14, మార్చి 2023 16 పేజీలు

## పుటాని తండాలో..
# దారుణం



కుక్కల దాడిలో బాలుడు మృతి

రఘునాధపాలెం మండలం పుటాని తండాలో ఘటన



భరత్ ఫైల్ ఫోటో

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త

రఘునాధపాలెం మండల పరిధిలోని పుటాని తండా గ్రామ పంచాయతీలో కుక్కల దాడిలో బాలుడు మృతిచెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాణోత్ రవీందర్, సంధ్య దంపతుల చిన్న కుమారుడు భరత్(5) గ్రామంలో పిల్లలతో ఆడుకుంటుండగా వీధిలో ఉన్న కుక్కలు దాడి చేశాయి. స్థానికులు గమనించి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో హుటాహుటిన ఖమ్మంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించాలని వైద్యులు సూచించడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా సూర్యాపేట సమీపంలో బాలుడు మృతిచెందాడు.

2లో..



- వచ్చే నెల 2వ తేదీన రెండవ సమావేశం
- ఎన్నికల కాలపరిమితి, కాంట్రాక్ట్ కార్మికులకు ఓటు హక్కులపై భిన్నాభిప్రాయాలు
- పాత పద్ధతి ప్రకారం నిర్వహించాలంటున్న మేజర్ సంఘాలు
- రెండో సిట్టింగ్‌లో ఒక క్లారిటీ వచ్చే అవకాశం
- మే నెల చివరి లేదా, జూన్ మాసంలో ఎన్నికలు
- వీడిన సస్పెన్స్, ప్రారంభమైన సింగరేణి ఎన్నికల ప్రక్రియ

## సింగరేణిలో మోగిన ఎన్నికల
# నగారా






ప్రారంభమైన మొదటి సమావేశం

2లో..



2లో..





- స్టే ఇచ్చేందుకు నిరాకరణ
- జూన్-22న ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలి
- తెలంగాణా హైకోర్టులో ఆసక్తికర పర్యవసానం
- గుడ్‌గవర్నెన్స్ పిటిషన్‌పై వాదనలు

## నిబంధనల మేరకే..
# పోడు పట్టాలివ్వాలి

అశ్వారావుపేట-ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ముందుగా నిర్దేశించుకున్న షెడ్యూల్ ప్రకారం పోడు పట్టాల జారీ చేసుకోవచ్చని గౌరవ తెలంగాణా హైకోర్టు సోమవారం వెల్లడించింది. అటవీసంరక్షణకు ఈ ప్రక్రియ గొడ్డలిపెట్టంటూ.,ఫోరంఫర్ గుడ్ గవర్నెన్స్ తరఫున పద్మనాభరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌మీద "స్టే" ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరిస్తూ, పట్టాల జారీ అనేది చట్టపరిధిలోనే జరగాలని చెప్పడం గమనార్హం. వచ్చే జూన్-22న తెలంగాణా ప్రభుత్వం ఈవిషయంలో కౌంటర్ దాఖలు చేయాల్సి ఉన్నది. ఐతే పద్మనాభరెడ్డి లేవనెత్తిన ఒక అంశం మాత్రం ఆసక్తికరంగా ఉన్నది. ఈ పోడు పట్టాల జారీ విషయంలో ఏదయితే తెలంగాణా సర్కార్ ఇటీవల ఒక "మెమో" జారీ చేసిందో.,అందులోని అంశాలు మునుపటి

# అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్ల పట్టాలు

- జీవో నెం. 58,59 పొడిగింపు.. మళ్లీ దరఖాస్తు చేసుకోండి
- పలు డివిజన్లలో పేదలకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ



16లో..



16లో...

# శభాష్ బానోత్ జ్యోతి

- అభినందించిన కలెక్టర్ అనుదీప్

# ఖమ్మంలో జబర్దస్త్ యాంకర్ రేష్మి సందడి





9లో...

# సింగరేణిలో మోగిన ఎన్నికల నగారా

కొత్తగూడెం, ప్రభాతవార్త:
సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఎన్నికల నిర్వహణలో కొన్ని ప్రత్యేక కారణాల వల్ల జాప్యం జరిగింది. ఈ విషయాన్ని కొన్ని జాతీయ కార్మిక సంఘాలు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాయి. దరిమిలా నిర్ణీత కాల పరిమితితో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో కేంద్ర కార్మిక శాఖ అధికారి డి.శ్రీనివాసులు అనే అధికారిని సింగరేణి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూచన మేరకు సోమవారం హైదరాబాద్‌లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ కార్యాలయంలో కార్మిక సంఘాల ప్రతినిధులు, యాజమాన్య ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి రిటర్నింగ్ అధికారి సింగరేణిలో నమోదు కాబడిన 33 కార్మిక సంఘాలను ఆహ్వానించారు. ఇందులో 15 కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో ప్రధానంగా ఎన్నికల కాలపరిమితి రెండు సంవత్సరాల కాలం ఉండాలా... అనే ప్రధాన అంశంతోపాటు ఎన్నికల బ్యాలెట్‌లో రెండు ఓట్ల విధానం ఉండాల, లేక ఒకే ఓటు విధానం అని ప్రధానంగా అభిప్రాయాలు సేకరించారు. ఈ విషయంలో ప్రధాన కార్మిక సంఘాలు అంటే ఇప్పటి వరకు కార్మిక సంఘాల ఎన్నికలలో విజయం సాధించిన ప్రముఖ సంఘాలైన టిబిజికెఎస్, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్ తదితర సంఘాలు పాతపద్ధతి ప్రకారం కాలపరిమితి నాలుగు సంవత్సరాలు ఉండాలని, ఎన్నికలలో ఇంత వరకు జరిగిన విధంగానే ఒకే ఒక్క ఓటు విధానాన్ని ఎంచుకున్నట్లు తెలిసింది. అలాగే కాంట్రాక్టు కార్మికులకు ఓటు హక్కు గాకుండా కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేకంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించినట్లు సమాచారం. మిగిలిన ప్రధాన విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకోవడానికి ఏప్రిల్ 2వ తేదీన జరిగే సమావేశం నిర్వహిస్తామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.శ్రీనివాసులు ప్రకటించారు. ఈ సమావేశంలో సింగరేణి యాజమాన్యం ప్రతినిధులుగా జిఎం పర్సనల్ కుమార్ రెడ్డి, కార్మిక సంఘాల ప్రతినిధులుగా ఎఐటియుసి ప్రతినిధులు డి.శేషయ్య, వాసిరెడ్డి సీతారామయ్య, టిబిజికెఎస్ ప్రతినిధులు బి.వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, ఐఎన్‌టియుసి ప్రతినిధులు బి.జనక్ ప్రసాద్, ఎస్.నర్సింహ రెడ్డి, హెచ్‌ఎంఎస్ ప్రతినిధులు రియాజ్ అహ్మద్, జె.నారాయణ, బిఎంఎస్ ప్రతినిధులు యాదగిరి సత్తయ్య, పులి రాజిరెడ్డి, సిఐటియు ప్రతినిధులు మంద నర్సింహ రావు, తుమ్మల రాజారెడ్డితోపాటు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు), శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం, సింగరేణి తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ (టిఎన్‌టియుసి), సింగరేణి గని కార్మిక సంఘం, దిసింగరేణి ఉద్యోగుల సంఘం, తెలంగాణ రీజనల్ కార్మిక సంఘం, సింగరేణి డ్రైవర్స్, ఇపి ఆపరేటర్స్ అండ్ ఆల్ ట్రేడ్ వర్కర్స్ అసోసియేషన్, సింగరేణి తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సెల్ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొని అంశాలను చర్చించారు.

# పుటాని తండాలో దారుణం

(మొదటి పేజీ తరువాయి..)

బాలుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనతో గ్రామంలో పిల్లలు, పెద్దలు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుక్కలను నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# రామయ్య సేవలో శ్రీశ్రీశ్రీత్రిదండి అహోబిలజీయర్‌స్వామి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సోమవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల జీయర్ స్వామి దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో మేళతాళాలు, మంగళవాయిద్యాలు నడుమ పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. జీయర్‌స్వామి ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థాన ఆవరణలో అనుబంధ ఆలయాలైన భద్రమహర్షి, శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయం, శ్రీలక్ష్మీతాయారమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# నిబంధనల మేరకే పోడు పట్టాలివ్వాలి

(మొదటి పేజీ తరువాయి..)

సర్కార్ ఇటీవల ఒక "మెమో" జారీ చేసింది..,అందులోని అంశాలు మునుపటి సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇక్కడే అనేక సంశయాలు కలుగుతాయి. అసలు గతంలో సు ప్రీంకోర్టులో ఏం జరిగిందో సింహావలోకనం చేసుకుందాం.

**సుప్రీంలో నలుగుతున్న వ్యవహారం :**

జాతీయ అటవీ హక్కుల చట్టం ద్వారా వన్య ప్రాణికి హాని తో పాటుగా బయోడైవర్సిటీకి విఘాతమని, అడవులనుంచి అనర్హులైన గిరిజనులను ఖాళీ చేయించాలంటూ..,ముంబై కి చెందిన "నాచ్యురల్ సొసైటీ" వారు సుప్రీంకోర్టులో 2008లో "పిల్" దాఖలు చేశారు. దీనిపై 13.02.2019 తేదీన గౌరవ జస్టిస్ అరుణ్‌మిశ్రా, జస్టిస్ నవీన్‌సిన్హా, జస్టిస్ ఇందిరాబెనర్జీలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం తీర్పు చెప్పింది. పిటిషనర్ వాదనతో ఏకీభవిస్తూ, దేశవ్యాప్తంగా 11.8లక్షల మందిని అడవులనుంచి మైదానప్రాంతాలకు తరలించాలని (ఎవిక్ట్‌చేయాలని), జూలై-24 తేదీ కల్లా ఈ ప్రక్రియ పూర్తిచేయాలని సంచలన నిర్ణయాన్ని ప్రకటించడంతో..,అలజడి మొదలయింది. కేంద్ర ప్రభుత్వం ఉలిక్కిపడింది. ఎపి-తెలంగాణాతో పాటుగా మొత్తం 19 రాష్ట్రాలను ఇందులో ప్రతివాదులుగా చేర్చారు. "అడవిలో అలజడి" శీర్షికతో ఆనాడు ప్రభాతవార్త ఈ విషయాన్ని ప్రముఖంగా వెల్లడించిన విషయం తెలిసిందే. ఐతే ఈ తీర్పుని నిలిపివేయాలని కోరుతూ భారత ప్రభుత్వం, అలానే గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాలు, కౌంటర్ దాఖలు చేశాయి. ఇందులోని అనర్థాలను, అసాధ్యాలను కూడా చాలా స్పష్టంగా కోర్టుముందుంచడంలో నాటి సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా సమర్థవంతంగా పనిచేయడంతో.., తీర్పుమీద "స్టే" లభించింది. జస్టిస్ మిశ్రా, జస్టిస్ నవీన్‌సిన్హా, జస్టిస్ ఎంఆర్ షా లతో కూడిన మరో బెంచ్..,13.02.2019 నాటి తీర్పు అమలుని ఆపడం జరిగింది. దేశవ్యాప్తంగా ప్రముఖ జీవశాస్త్రవేత్తలు, గిరిజన హక్కుల సంఘాల వారు కూడా ఈ స్టే పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాగా సుప్రీంలో ఈ పిల్‌కి సంబంధించి లీగల్‌ఎండ్ వచ్చిందా లేదా అనేది మాత్రం తెలియలేదు. ఈ పరిస్థితుల్లో గుడ్‌గవర్నెన్స్ వారు వేసిన పిటిషన్‌లో "సుప్రీం ఆదేశాలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వ మెమో ఉన్నదని పేర్కొనడం" గమనార్హం.

# ఆలస్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర ఇట్టి దరఖాస్తులను తీసుకొని వీటిపై స్పందించి వెంటనే తగుచర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 89 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఏవో కిరణ్‌ప్రకాష్, సీపీవో సత్యనారాయణరెడ్డి, డీపీవో జగదీశ్వర్, డీఎడబ్ల్యూవో శ్రీనివాస్, జీఎం ఇండస్ట్రీస్ హరిప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, డీడబ్ల్యూవో సబిత, ఏడీ సర్వేలాండ్ రికార్డ్ ప్రభాకర్, టీసీఎస్‌వో వసంతలక్ష్మి పాల్గొన్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

## రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించు ఇంటర్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్‌లను, సంబంధిత అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ వార్షిక పరీక్షలను కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని, అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తూ పరీక్షలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్ పరీక్షల సమయంలో విద్యార్థుల కోసం రాష్ట్ర యంత్రాంగం ప్రత్యేకంగా టెలీ మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416ను ఏర్పాటు చేసిందని, పరీక్షల సమయంలో ఆందోళనకు టెన్షన్‌కు గురయ్యే విద్యార్థులు, 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేస్తే మానసిక నిపుణులు, వైద్యులు ఉచిత కౌన్సిలింగ్ నిర్వహిస్తారని ఈ సదుపాయంపై విద్యార్థుల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, అలాగే రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని 040-24601010 నెంబర్ నందు సందేహాల నివృత్తి కోసం సంప్రదించాలని, ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఇంటర్ పరీక్షల సమయంలో విద్యార్థులకు వివిధ రకాల సేవలు అందించేందుకు టీఎస్‌బిఐఎం సర్వీసెస్ మొబైల్ యాప్ వినియోగించుకోవాలని పరీక్షా కేంద్రం వివరాలు ఆ యాప్‌లో ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి గోపాల్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, డీపీవో జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

రాయపర్తి, మార్చి 13, ప్రభాతవార్త
దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని కొండూరు గ్రామంలో శ్రీసిద్దేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్థంబం గ్రామంలోని కట్టమైసమ్మ, పెద్దమ్మ తల్లి విగ్రహాల పునఃప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి గ్రామ ప్రజలు పూలు చల్లుతూ మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండూరు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ దేవతలు ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నారు. ప్రజలు బీఆర్ఎస్ నేతృత్వంలోని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నడుస్తున్న పాలనలో సుఖ సంతోషాలతో, శాంతి సౌఖ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మునవత్ నరసింహానాయక్, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు సుధీర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు కుందూరు రామచంద్రారెడ్డి, జక్కుల వెంకటరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ కర్ర సరిత రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కంటి వెలుగు సెంటర్‌ను సందర్శించిన డా.అప్పయ్య

వెంకటాపూర్, మార్చి 13, ప్రభాతవార్త :
మండలంలోని నర్సాపూర్ కంటి వెలుగు కేంద్రాన్ని డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెపు అప్పయ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఉచితంగా కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. దగ్గర చూపు ఉన్న వారికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వాలని, దూరపు చూపు ఉన్న వారికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ పై ఇస్తామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారి రిషిత, పబ్లిక్ హెల్త్ నర్ శోభ, ఆప్టోమెట్రిస్ట్ సుమన్, ఏఎన్ఎం రజిత, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారుల సమన్వయలోపం వల్లే సాగునీటి సమస్య: సండ్ర



తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త

ఇరిగేషన్ అధికారుల సమన్వయం లోపం, అవగాహన రాహిత్యంతో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్‌లో నీళ్ళు పుష్కలంగా ఉన్నా ఎప్పుడో చేయాల్సిన మరమ్మత్తు పనులను ప్రస్తుతం చేయడంతో పాటు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వానికి నీళ్ళు ఉండి కూడా చెడ్డ పేరు తీసుకువస్తున్నారని, అధికారులకు ఏ కాలువ ఎక్కడ ఉందో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. రైతులు సాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయమై కలెక్టర్, జిల్లా మంత్రి, ఇరిగేషన్ ఇ ఎన్ సిలు మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్ళగా నీటి ప్రవాహం పెరిగిందని, సాగర్‌లో నీటి శాతం తగ్గినా ఏనాడు పంటలు ఎండిపోలేదని జిల్లా అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని వారాబంధి లేకుండా నిరంతరాయంగా సాగర్ జలాలు విడుదల చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి, మధిర నియోజక వర్గాల్లో వారాబంధి లేకుండా పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ఇ ఎన్‌సి నాగేంద్రకుమార్‌ను కాలువలు పరిశీలించడం కోసం జిల్లాకు వచ్చారని గుర్తు చేశారు. సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లో పంటలు ఎండిపోకుండా ఉండాలంటే వారాబంధి లేకుండా నిరంతరాయంగా నీటి సరఫరా జరగాలని కోరారు. సాగర్‌లో 512 అడుగుల నీరు ఉన్నా పంటలు కాపాడలేని పరిస్థితిలో ఉన్నామంటే ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమేనని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఇ ఎన్ సి నాగేంద్రకుమార్, ఎస్‌ఈ శ్రీనివాస నాయక్, ఈఈ అప్పల్నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావడం అభినందనీయం

**- సీఐను అభినందించిన అధికారులు**

తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త





తనకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తన వంతు కర్తవ్యంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం స్మారక కళావేదిక ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 1978-79లో పదవ తరగతి చదివిన నాసగోని నరేష్‌బాబు ప్రస్తుతం సీఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన కుమారుడు రఘువంశీ చార్టెట్ అకౌంట్‌గా ఉన్నారు. అయితే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంతో మందిని ఉన్నత శిఖరాలకు చేర్చగా, నరేష్‌బాబు తన తల్లిదండ్రులైన నాసగోని మల్లయ్య, కమలాబాయి జ్ఞాపకార్థం కళావేదికను ఏర్పాటు చేయడం అభినందనీయం అని, పాఠశాలలో చదివిన ప్రతి ఒక్కరు తమకు విద్యా బుద్దులు నేర్పి సమాజంలో గుర్తింపు తీసుకువచ్చిన పాఠశాలను మరువకుండా ఉండటం కోసం బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ముదాహం అన్నారు. సాధారణంగా పోలీస్‌లు అంటే ఇన్‌కమింగ్ అనే పదమే జనం దృష్టిలో ఉంటుందని, నరేష్ మాత్రం దానికి భిన్నంగా పాఠశాలకు స్మారక కళావేదిక ఏర్పాటు చేయటంతో ఆయన మిత్రులు, పూర్వ విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా నరేష్‌బాబు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన తనకు గుర్తింపు రావడంతో పాటు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా నరేష్‌బాబును ఎంఇఓ ఎన్. దామోదరప్రసాద్, రిటైర్డ్ ఎంపిడిఓల సంఘం మాజీ అధ్యక్షులు ఎండి. నవాబ్‌పాషా, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి నరేష్ బాబు దంపతులను సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎంపిటిసి రఘుపతిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, జివిఆర్. డి. వెంకటలాల్, తోట ప్రసాద్, బద్దం కోటిరెడ్డి, నాసగోని సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రుణ మాఫీ

**ముమ్మరంగా హాత్ సే హాత్ జోడో యాత్ర**

సత్తుపల్లి,మార్చి 13, ప్రభాతవార్త:



ఏఐసీసీ మరియు టీపీసీసీ ఆదేశానుశారం సత్తుపల్లి నియోజకవర్గంలో 16 రోజు సోమవారం పార్టీ టీపీసీసీ సీనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంగా విస్తృతంగా జరిగింది. మండలంలోని రామగోవిందాపురం, మేడిశెట్టివారిపాలెం, గౌరిగూడెం, సిద్దారం, సదాశివునిపాలెం గ్రామాలలో ప్రజలతో చేయి చేయి కలుపుతూ గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ రాహుల్ గాంధీ సందేశ పత్రాన్ని ఇంటింటికీ అందిస్తూ సంభాని యాత్ర సాగిస్తున్నారు. ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాలో సంభాని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షలు రుణ మాఫీ చేస్తామని, రూ.500 కే గ్యాస్ సిలిండర్లను ఇస్తామని, రూ.5 లక్షలకే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో తదితర కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల మరియు పట్టణ అధ్యక్షులు శివ వేణు, కొర్రపాటి సాల్మన్‌రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఆలావత్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు గుంటూరు శివ, శంకర్‌రావు, దుబ్బాక చందు, రేపాక నర్సింహం, చెన్నారావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుమారి ఇతర కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇరువురు అరెస్టు

ఆళ్లపల్లి ప్రభాతవార్త:

గత ఫిబ్రవరి 17న ఆళ్లపల్లి మండలంలో మూడు క్వింటాళ్ల గంజాయి పట్టుపడి ఒక్కరు పారిపోగా మరొకరు పోలీసులకు చిక్కారు. పోలీసులకు చిక్కిన భరత్‌ను విచారించగా తనతోపాటు మరో ఇద్దరు ఉన్నారని వెల్లడించారు. ఈ క్రమంలో నిందితులపై నిగా ఉన్నప్పటికీ పోలీస్ డ్యూటీలో విధులు నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా ఆదివారం రాత్రి టేకలపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ సతీష్‌అరుణ్ తమ సిబ్బందితో కలిసి అనంతగు ఆళ్లపల్లి మధ్య వాహనాలు తనిఖీ చేస్తున్నారు. తనిఖీ చేస్తున్న క్రమంలో నరేందర్, రాము అనే ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. పారిపోతున్న నిందితులను పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి దొరికింది. దొరికిన గంజాయి దొరికిన నింధితులను విచారించగా 17వ తారీఖున గంజాయి స్మగ్లింగ్‌లో తమతో వచ్చిన భరత్ పట్టుపడగా తాము ఇద్దరం కలిసి పారిపోయామని పారిపోతున్న క్రమంలో కొంత గంజాయిని తిర్లాపురం దగ్గర దాచిపెట్టి వెళ్ళామని, ఆదివారం రాత్రి దాచిపెట్టిన గంజాయిని తీసుకెళ్లన్న క్రమంలో పట్టుకున్నట్లు ఆళ్లపల్లి ఎస్ఐ తెలిపారు. వారి నుండి కొంత గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు.

# తల్లాడలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త

తల్లాడలో ఎమ్మెల్సి కవిత జన్మదిన వేడుకలు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగాయి. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూపాటి భద్రరాజు, డి. వెంకటలాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మూకర ప్రసాద్, జీవిఆర్, తేళ్ళూరి రఘు, గురిజాల రామిరెడ్డి, వరపర్ల ఉదయ్, ఎక్కిరాల సుదర్శన్, బద్దం కోటిరెడ్డి, చల్లా నాగులు, నల్గొండ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పంచాయతీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



కామేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త :

కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్‌గా పనిచేస్తున్న కొంగరి బాబు గత ఐదు నెలలుగా వేతనాలు రాని కారణంగా మనస్థానికి గురై పంచాయతీ కార్యాలయంలోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి నిరసనగా కామేపల్లి మండల కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు. టిఆర్ఎస్కెవి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఉప్పు తల వెంకన్న మాట్లాడుతూ బంగారు తెలంగాణలో వివిధ రకాల ఉద్యోగులతో పాటు అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న సిబ్బందికి సైతం జీతాలు ఇవ్వలేకపోవడం దారుణం అన్నారు. గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత రంగాల అవార్డులకు కారణమైన పంచాయతీ కార్మికులను ప్రభుత్వం విస్మరించడం దారుణం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలలో అతి తక్కువ వేతనాలతో పంచాయతీ వర్కర్స్ యునియన్ టిఆర్ఎస్కెవి అధ్యక్షులు ఏం మల్లికార్జునరావు అన్నారు. పంచాయతీ కార్యికులను ఆదుకొని పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని. బిల్ కలెక్టర్ కారాబారు కు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని. పంచాయతి కార్మికులందరికీ కనీస వేతన అమలు చేయాలని. ఉద్యోగ భద్రతతో పాటు పి యఫ్. ఇ ఎస్ ఐ కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాయల కృష్ణ, నాగపురి వంశీ ఇజాక్, నారాటి నాగేశ్వరావు, జరపల రామదాస్, తిలక్, బి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్దురాలిని అక్కున చేర్చుకున్న మార్తా హోమ్

కామేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త :



తిరుమలాయపాలెం మండలం పిండిపోలు గ్రామస్తురాలు, దొండేడి విజయమ్మ అనే మానసిక వికలాంగురాలు (60)సంవత్సరాలు అనే వృద్దురాలను ఆదరించే వారు ఎవ్వరు లేక వారి అక్కలు మార్తా హోంకి తీసుకురాగా, ఆ వృద్దురాలను మార్తా హోం సోమవారం అక్కున చేర్చుకుంది. ఇప్పటి వరకు మార్తా హోమ్ 30మంది అనాధులను ఆదరిస్తుంది. దాతలు ముందుకొస్తే మరీంత మందికి సహాయం చేస్తామని చెప్పారు.

## పరీక్షల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



కామేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త :

కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉన్న తక్కువ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని 10వ తరగతిలోఉత్తమ గ్రేడ్లు సాధించాలని మండల విద్యాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు సోమవారం కోరారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామేపల్లిలో సాయంత్రం 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన ఆయన విద్యార్థులు ఈ తక్కువ సమయంలో ప్రతి నిమిషాన్ని ఉపయోగించుకొని పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం ఉమాశంకర్, ఉపాధ్యాయులు విజయశ్రీ, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



తొలితరం తెలుగు కవయిత్రి, రామాయణాన్ని తెలుగులోకి అనువధించిన కుమ్మరి మొల్లమాంబ 583వ జయంతి వేడుకలు సోమవారం పట్టణంలోని కుమ్మర ప్రజాపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట మొల్ల చిత్రపటానికి కొబ్బరికాయ కొట్టి, పూలదండలతో అలకించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ .. రానున్న రోజుల్లో భద్రాచలం రామాలయం ప్రాంతంలో రామాయణాన్ని తెలుగులోకి అనువధించిన కవిత్రి మొల్ల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు సభ్యులు తెలియజేశారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇందారపు లక్ష్మణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి కొలిచలం నవీన్‌కుమార్, విజ్జగిరి రాజాకిరణ్, నియోజకవర్గం కార్యదర్శి రాధాకృష్ణ, నియోజకవర్గ వృత్తి విభాగం సంఘ అధ్యక్షులు రెల్లి తాతారావు, సెగ్గం లక్ష్మణరావు, భాస్కర్, దరిపల్లి సత్యనారాయణ, నానిపల్లి శ్రీనివాస్, ప్రతాప్, హెచ్‌డీఎఫ్‌సీ కోటి, కేబుల్ భాస్కర్, బొడ్డుపల్లి విశ్వనాధం, తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సు పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

తెలంగాణ మైనార్టీ జూనియర్ కళాశాల బూర్గంపహాడ్ గర్ల్స్ -1 నందు స్టాఫ్ నర్సు పోస్టు ఒకటి ఖాళీగా ఉందని, కళాశాల ప్రధానోపాధ్యాయులు కే.హిమబిందు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్టాఫ్ నర్సు పోస్టు అవుట్ సోర్సింగ్ పద్దతిలో నియమించడం జరుగుతుందని, నెలకు వేతనం రూ.25వేలు ఇవ్వబడునని, అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలియజేశారు. బీఎస్సీ నర్సింగ్ లేదా జనరల్ నర్సింగ్ పూర్తి చేసి, అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు సారపాక మసీదు రోడ్డు బ్రిడ్జి పక్కన ఉన్న తెలంగాణ మైనార్టీ జూనియర్ కళాశాల బూర్గంపహాడ్ గర్ల్స్ -1 నందు తమ ఒరిజినల్ సర్టిఫికేట్ జిరాక్స్‌లు, ఆధార్‌కార్డ్, పాస్‌ఫోటో -1 తీసుకుని నేటి నుండి ఈ నెల 17వ తేదీ వరకు ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## ఔరా .. మురళి ..

### -50 సార్లు రక్తదానం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో ఓ ట్రస్ట్‌గా ఏర్పడి ఏజెన్సీలోని అనేక మంది గర్భిణీలకు, పసిపిల్లలకు, ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఆపరేషన్ నిమిత్తం రక్తదానం కోసం అడిగితే తన ట్రస్ట్ తరుపున మేమున్నామంటూ ముందుకు వస్తూ క్షణాల వ్యవధిలోనే .. ఏ సమయమైనా కానీ .. చివరికి అర్థరాత్రి సంప్రదించిన స్పందించే ట్రస్ట్ మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్. కాగా ఆ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి సోమవారం నాలుగు రోజుల బాబుకు రక్తదానం చేశారు. దీంతో ఆయన రక్తదానం చేసిన సంఖ్య 50సార్లుగా నిలిచింది. వివరాలలోకి వెళ్ళగా .. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పాల్వంచ మండలానికి చెందిన పొడియం నవీన అనే మహిళ తన నాలుగు రోజుల బాబుకు ఎస్ఎన్‌సీయూలో చికిత్స పొందుతున్నాడు. బాబు పరిస్థితి విషమంగా ఉండడంతో అత్యవసరంగా వైద్యులు రక్తం ఎక్కించాలని సూచించారు. దీంతో రక్తం కోసం మదర్ థెరిస్సా చారిటబుల్‌ట్రస్ట్‌ను ఆశ్రయించగా వెంటనే స్పందించిన ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి 50వ సారి ఏ పాజిటివ్ రక్తదానం చేయించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాబును ఆదుకున్నారు. పేషెంట్ బంధువులు రక్తదాతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ .. ప్రతిరోజు సరైన సమయంలో రక్తం దొరకక చాలా మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున యువత, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి ఆదుకోవడం చాలా సంతృప్తినిస్తుందని అన్నారు.

# సీపీయం జనచైతన్య యాత్ర బహిరంగ సభకు తరలిరండి

### -సీపీయం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ మిడియం బాబురావు

చర్ల, ప్రభాతవార్త :




కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీయం జనచైతన్య యాత్ర నిర్వహిస్తుందని సీపీయం రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు అన్నారు. చర్ల సీపీయం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. మార్చి 17న హన్మకొండలో ప్రారంభమయ్యే యాత్ర మార్చి 19న చర్ల మండలానికి చేరుకుంటుందని, ఈ సందర్భంగా మధ్యాహ్నం మూడు గంటలకు చర్ల బస్టాండ్ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు సీపీయం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొంటారని, వేలాదిగా ప్రజలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజేపీ ప్రభుత్వ హాయంలో 9 ఏండ్ల పాలనల్లో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు వేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను దేశ కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతుందని, మత విద్వేషణ రెచ్చగొట్టి దేశ లౌకిక వ్యవస్థ ధ్వంసం చేస్తున్నాదని విమర్శించారు. ప్రజాస్వామిక హక్కులు దాడి చేస్తున్నదని, దేశ సమీకతను బిజేపీ ప్రథమ శత్రువుగా మారిన నేపథ్యంలో ప్రజా సమస్యల కోసం, పరిష్కారం కోసం మతం మాద వ్యతిరేకంగా ప్రజలను ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేయాలని జనాత్ చేతన యాత్రను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.బ్రహ్మచారి, మండల కార్యదర్శి కారం నరేష్, మండల కమిటీ సభ్యులు రామారావు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకు ఆదివారం సాయంత్రం బస్టాండ్‌లో ఎస్సై మధుప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సాధారణ తనిఖీలు చేస్తుండగా తమిళనాడు రాష్ట్రంలోని చైన్నెకు చెందిన ముగ్గురు జీవనందన్, మనికందన్, శంకర్‌లు అనుమానాస్పదంగా కనిపించగా వారిని తనిఖీ చేసే క్రమంలో జీవనందన్,మనికందన్‌లు తనిఖీ చేస్తుండగా శంకర్ పోలీసులను చూసి పారిపోయాడు. వారి వద్ద ఉన్న మూడు బ్యాగులలో 16 కిలోల గంజాయిని ఉండటాన్ని గమనించి అదుపులోకి తీసుకున్నారు. వీరు ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దులలో గల సీలేరు వద్ద కొనుగోలు చేసి చెన్నైలో అమ్ముటకు అక్రమంగా తరలిస్తున్నట్లు ఏఎస్పీ పారితోష్ పంకజ్ తెలిపారు. ఈ గంజాయి విలువ రూ.3,20,000ల విలువ ఉంటుందని తెలిపారు. దీంతో భద్రాచలం టౌన్ సీ.ఐ నాగరాజు కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్‌లకు అవగాహన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల ఎం.వీ.ఐ కార్యాలయంలో ఎంవీఐ తోట తిరుపతి, ట్రాఫిక్ ఎస్సై వి.ఎన్.రావు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్‌లకు,టాటా మ్యాజిక్ డ్రైవర్‌లకు సోమవారం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా తమ వాహనాలలో ధరల పట్టిక తప్పకుండా ఉండాలని లేని పక్షంలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## నిరుపేద మహిళకు సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

చిన్ననల్లబెల్లి గ్రామంలో అతినిరుపేద కుటుంబానికి చెందిన కొమరం జోగమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెకు బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహా యాన్ని అందించారు. కడుపులో గడ్డలు ఏర్పడి నరకయాతన అనుభవి స్తున్న కొమరం జోగమ్మకు ఆపరేషన్ ఖర్చులు రూ.30వేలకు పైగా అవుతుండగా డాక్టర్‌లు తెలిపారని, రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబం అంత ఖర్చును భరించలేని స్థితిలో ఉండటాన్ని గమనించి బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ సభ్యురాలు కుంజా నాగలక్ష్మి నిర్వాహకుల దృష్టికి తీసుకువెళ్ళి కొంత నగదు సహాయాన్ని అందించారు. కొమరం జోగమ్మకు సహాయం చేయదలచిన వారు 9390582157 నెంబర్‌కు ఫోన్ పే ద్వారా విరాళం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## మంచినీటి బోరు పనులు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని కొత్తదంతెనం గ్రామంలో మంచినీటి బోరు నిర్మాణ పనులకు ఎంపీపీ రేసులక్ష్మి సోమవారం పూజలు చేసి ప్రారంభించారు. వచ్చే వేసవికాలం దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ నిధులతో చేపట్టే మంచినీటి బోరు నిర్మాణం పూర్తి అయితే గ్రామంలోని కొంతమేరకు మంచినీటి సమస్య తీరుతుందని ఆమె అన్నారు.

-కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

కొత్తదంతెనం గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ రేసులక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఎంపీపీఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ .. కంటికి సంబంధించిన సమస్యలు ఉన్న ప్రజలకు ఈ కంటి వెలుగు కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, అంధత్వ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోడ్లు ప్రభుత్వం అందిస్తుందని, ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాములు, స్థానిక సర్పంచ్ పూజారి కృష్ణవేణి, నర్సాపురం పీహెచ్‌సీ వైద్యులు నిషాంత్‌రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం.డీ.జానిపాషా, దామెర్ల శ్రీనివాసరావు, మోత్కూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం మండలంలో జడ్పీచైర్మన్ కోరం కనకయ్య పర్యటన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య దుమ్ముగూడెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామపంచాయతీలో ఉన్న సిరిగుండం గ్రామంలో లివింగ్ సాక్రిఫైజ్ మిషనరీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి ట్యాంకును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా.తెల్లం వెంకట్రావు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, తుక్కూరి బ్రహ్మయ్య, ఎంపీటీసీలు మడకం రామారావు, సోడే తిరుపతి, స్థానిక సర్పంచ్ రజిని, ఆదినారాయణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలు వివరించేందుకు జన చైతన్య యాత్ర

### 19న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకి ప్రవేశం

*చింతకాని, మార్చి 13, ప్రభాతవార్త :*

ప్రధాని నరేంద్రమోడీ పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం హాస్యాస్పదంగా మారిందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు సోమవారం వ్యాఖ్యానించారు. గవర్నర్ల రూపంలో కేంద్ర, రాష్ట్రాలపై విచ్చలవిడి అధికారాన్ని చలాయిస్తోందన్నారు. ప్రతిపక్షాలు, మీడియా, ప్రశ్నించే గొంతుకులను బీజేపీ ప్రభుత్వం నొక్కి వేస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ (ఎం) ఆద్వర్యంలో 17వ తేదీ నుంచి 29వరకు జన చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం చింతకాని సీపీఐ (ఎం) మండల పార్టీ సమావేశంలో పోతినేని మాట్లాడుతూ.... 17వ తేదీన హన్మంకొండ నుంచి మొదలయ్యే యాత్రను పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 13రోజుల పాటు కొనసాగి ఈ యాత్రలు 29న హైదరాబాదులో ముగుస్తాయన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి ప్రకాష్ కారత్ ముఖ్య అతిథిగా హాజరౌతారని తెలిపారు.



కార్పొరేట్లకు దోచిపెట్టమే బీజేపీ పాలనగా సాగుతుందన్నారు. మోడీ ప్రధాని అయ్యే నాటికి 10వేల మంది ప్రపంచ సంపన్నుల్లో ఒక్కడిగా ఉన్న గౌతమ్ అదానీ 9ఏళ్ళలో మూడో స్దానానికి చేరాడంటే బీజేపీ ఎంతలా కార్పొరేట్లకు దోచిపెడుతుందో అర్ధం అవుతోందన్నారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, బొగ్గుబావులు, విద్యుత్, రోడ్లు, భూమి, వ్యవసాయ, మార్కెట్లు ఇలా అన్నింటినీ పెట్టుబడుదారులకు దారాదత్తం చేసే చర్యలను నిరసిస్తూ సీపీఐ (ఎం) జన చైతన్య యాత్రలు కొనసాగుతాయన్నారు. రాష్ట్రాలపై గవర్నర్ల రూపంలో కేంద్రం విచ్చలవిడి పెత్తనం చెలాయిస్తుందని ఆరోపించారు. రాష్ట్రాల పాలనలో గవర్నర్ల జోక్యం అధికమైందన్నారు. చివరకు ఏ మంత్రులను తొలగించాలో దిశా నిర్ధేశం చేసే స్దాయికి గవర్నర్ల పెత్తనం వెళ్ళిందన్నారు. ఉపాధి హామీ, వ్యవసాయ సబ్సిడీలలో కోతలు పెడుతుందన్నారు. మతం పేరుతో జనాన్ని బీజేపీ మభ్యపెడుతోందన్నారు. కేంద్రంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలనూ జన చైతన్యయాత్రలో ప్రస్తావిస్తామన్నారు. ఈ నెల 19న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి యాత్ర ప్రవేశించి 21 నుంచి 25వ తేదీ వరకు ఖమ్మం జిల్లాలో జన చైతన్య యాత్ర కొనసాగుతుందని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 450కి.మీ మేర యాత్ర కొనసాగుతుందన్నారు. ఖమ్మం జిల్లాలో 13కేంద్రాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామని చెప్పారు. ఒక్కో సభకు 3 నుంచి 6వేల మంది వరకు హాజరైతారని తెలిపారు. 23న భగత్ సింగ్ వర్ధంతి సందర్బంగా ఖమ్మంలో రెడ్ షర్ట్ వాలంటీర్లతో యాత్ర కొనసాగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో వారం రోజుల పాటు కొనసాగే యాత్ర విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు, తోటకూరి వెంకటనర్సయ్య, మద్దిన్ని బసవయ్య, కాటబత్తిని వీరబాబు, గడ్డం రమణ, పులి యజ్ఞనారాయణ, కిరణ్‌బాబు, కూచిపూడి బుచ్చిబాబు, గడ్డం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోలాటంతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది

### సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనం

*చింతకాని, మార్చి 13, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలవాల జనార్ధన్, ఇనుకుళ్ళ బ్రహ్మారెడ్డి, వత్సవాయి మంగారావ్, మందటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు గత 40రోజులుగా సుమారు 100మందికి కోలాటంలో శిక్షణను ఇస్తూ.... చివరి రోజు ఆదివారం కోలాటం శిక్షణ పూర్తి చేసుకున్న సందర్బంగా గ్రామస్తులు భారీ జన సందోహంతో ఊరేగింపు కార్యక్రమం కోలాటంలో కళా ప్రదర్శన సోమవారం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ముఖ్య అతిథిగా హాజరై ముందస్తుగా గ్రామంలోని ప్రధాన వీధులలో ప్రదర్శన నిర్వహజుస్తూ గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది. అనంతరం కమల్‌రాజు మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న మహిళల కోరిక మేరకు అలవాల జనార్ధన్ చేసిన కార్యక్రమం చాలా గొప్పదని సంసంకృతి సాంప్రదాయాలకు




అద్దం పట్టేలా ఉందన్నారు. గ్రామాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. ప్రస్తుత పరిస్దితులలో ఆరోగ్యానికి కూడా కోలాటం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిరోజు సుమారు ఒక అర్దగంట పాటు కోలాటం కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. రానున్న రోజులలో గ్రామస్తులందరూ జనార్దన్ సహకరిస్తూ వారి వెంట అండగా ఉండాలన్నారు. అనంతరం అలవాల జనార్దన్ దంపతులకు కోలాటం మాస్టారు సైదులుకు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు పర్సగాని తిరుపతికిషోర్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, సర్పంచ్ లింగం రేణుక, నాయకులు బొడ్డు వెంకటరామారావు, వేముల నర్సయ్య, సుడా డైరెక్టర్ చల్లా అచ్చయ్య, రేఖం వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, కాలంగి డేవిడ్, మండె రామలింగయ్య, మండే బాబు, లింగం నరేష్, మేకల ప్రసాద్, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సహకార సంఘాల చైర్మన్‌లు, రైతుబందు నాయకులు, స్దానిక బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విజయకుమారి కుటుంబానికి రూ. 5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

### కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం కల్పించాలి...

*చింతకాని, మార్చి 13, ప్రభాతవార్త :*

చాలీచాలని జీతాలు... భారమైపోతున్న కుటుంబ జీవనం... ఈ క్రమంలో అనారోగ్యం పాలై చనిపోతే కుటుంబం మొత్తం రోడ్డునపడి అనాధలుగా మిగిలిపోతున్నా గానీ... కనీసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండటం లేదని జీతాలు పెంచే పరిస్దితి లేకుండా పోయిందని టీఎస్జీవో జిల్లా అధ్యక్షురాలు సలవాది జ్యోతి సోమవారం తెలిపారు. అనంతసాగర్ గ్రామానికి చెందిన గంటల విజయకుమారి అనారోగ్యం పాలై ఆదివారంర మృతి చెందడంతో ఆమె భౌతి



కాయాన్నికి నివాళులర్పించారు. . పెరిగినటు వంటి నిత్యావసర సరుకుల ధరలు అకాశాన్ని అంటుతుంటే అంగన్వాడీ టీచర్స్, కార్యకర్త జీతాలు కుటుంబాన్ని గడుపుకోవటం కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ అనారోగ్య పరిస్దితిలో టీచర్లు చనిపోతే ఆ కుటుంబంను ఆదుకునే వారు కరువైయ్యారు. వెంటనే పాలక ప్రభుత్వాలు చనిపోయిన అంగన్వాడీ టీచర్ కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని ఆమె అన్నారు. అంతే కాకుండా రూ. 5లక్షలు ఎక్స్‌గ్రేస్ అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా పెన్షన్ సౌకర్యం కల్పించాలని దహన సంస్కరణ ఖర్చులు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు కుంభ వసంత, కుంభం అరుణ, నిర్మల, కవిత, నాగమణి, నిర్మల, సీతారత్నం, సైదమ్మ, సావిత్రి, మంగమ్మ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## విద్యార్ధులు చదువుపై దృష్టి పెట్టాలి : ఎంఎంఓ

*మధిరటౌన్,మార్చి13ప్రభాతవార్త*

విద్యార్థులు పరిక్షల సమయాన్ని పరిగణలోకి తీసుకుని ప్రత్యేకంగా చదువుపైనే దృష్టిసారించాలని జిల్లా ఎకడమిక్ మానిటరింగ్ అధికారి రవికుమార్ సూచించారు. సోమవారం మహాదేవపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థులతో విద్యార్థులు సబ్జెక్టుల వారిగా పటిష్టమైన ప్రణాళికతో పరిక్షలకు సిద్దంకావాలన్నారు. సమయాన్ని వృధాచేయకుండా, చదువుపైనే దృష్టికేంద్రీకరించాలని, పరిక్షల పై ఎటువంటి భయానికి ఆందోళనకు గురికావద్దని సూచించారు.




## కంటి వెలుగు విజయవంతం



*బోనకల్, మార్చి 13, ప్రభాతవార్త :*

ఈ నెల 1వ తేదీ నుంచి 13వ తేదీ వరకు తూటికుంట్ల గ్రామంలో జరిగినటువంటి కంటి వెలుగు కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు కంటి సమస్యలను డాక్టర్ల బృందానికి వివరించి పరీక్షించిన డాక్టర్లు గ్రామ ప్రజలకు తగు సలహాలు, సూచనలు ఇస్తూ కళ్ళు మసగా ఉన్నటువంటి పేషెంట్లకు కళ్ళద్దాలు ఇస్తూ వారికి కావాల్సినటువంటి మందులను సరఫరా చేశారు. సుదీర్ఘంగా 13రోజులు జరిగినటువంటి ఈ కార్యక్రమంలో డాక్టర్లు అంకితభావంతో ప్రత్యేకమైన శ్రద్ద తీసుకుంటూ గ్రామ ప్రజలకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డా॥ ప్రియాంక, ఆప్తమాలజిస్ట్ లేనిన్, సీహెచ్‌వో దానయ్య, ఏఎన్ఎం నవనీతమ్మ, గ్రామ సర్పంచ్ నోముల వెంకటనర్సమ్మ, వైస్ సర్పంచ్ తుళ్ళూరు కొండలరావు, ఆశ వర్కర్స్ మాజీ ఎంపీపీ తుళ్ళూరు రమేష్, నోముల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుజాత మృతదేహానికి భట్టి నివాళి

*బోనకల్, మార్చి 13, ప్రభాతవార్త :*



రావినూతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ సొసైటీ అద్యక్షులు మైనేని నారాయణ సతీమణి మైనేని సుజాత ఆదివారం గుండెపోటుతో మరణించగా ఆమె పార్ధీవదేహాన్ని శాసనస భ్యులు సీఎల్పీ నాయకలు మల్లు భట్టి విక్రమార్క సోమవారం సందర్శించి ఆమె మృతదేహానికి నివాళులర్పి ంచారు. వారు వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, శాస్త్రీ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా భద్రునాయక్, నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### -ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

*మధిరటౌన్, మార్చి13ప్రభాతవార్త*



బుధవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఇంటర్‌మీడియట్ పరిక్షలకు సంబందించి మధిర మండలంలో ఏర్పాటు చేసిన సెంటర్లలలో ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.జయదాస్ తెలిపారు. సోమవారం కళాశాలలో ఆయన ఆధ్వర్యంలో ఛీఫ్‌సూపరిండెంట్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. మధిర పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీనిధి,సుశీల జూనియర్ కళాశాలలో పరిక్ష కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరిక్షలు ఉ.9గం.ల నుండి మధ్యాహ్నాం 12గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు అరగంట ముందే పరిక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 1నిముషం ఆలస్యమైనా పరిక్షకు అనుమతించడం జరుగదని ఈవిషయాన్ని విద్యార్థులు, తల్లితండ్రులు గుర్తుంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వకళాశాలలో 261 మంది, సుశీల కళాశాలలో 351మంది,శ్రీనిధి కళాశాలలో ఒకేషనల్,జనరల్ విద్యార్థులు 246మంది పరిక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రతి సెంటర్‌కు 100మీ. దూరం వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన తెలిపారు.




# వీవోఏలకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం కల్పించాలి

## - వీవోలేను సెర్ప్ సంస్థలో ఉద్యోగులుగా గుర్తించాలి



*చంద్రుగొండ, మార్చి 13 - ప్రభాతవార్త:*
చంద్రుగొండ మండలంలో వివిధ గ్రామ సమైక్యలలో పనిచేస్తున్న 24 మంది సీఐటీయూ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా అధ్యక్షులు ఎనీనడ అమీనా, ఉపాధ్యక్షులు నరేష్, కార్యదర్శిగా కమల్, కోశాధికారిగా శివలక్ష్మీ, సహాయ కార్యదర్శిగా సునీత నియమిస్తూ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ... గ్రామాల్లో సంఘాలను పటిష్టవంతంగా తయారు చేయడానికి వీవోఏలు ఎంతగానో కృషి చేస్తున్నారని, అయినప్పటికీ మాకు ఎటువంటి ఉద్యోగ భద్రత కానీ సెర్ప్ సంస్థలు ఉద్యోగులుగా గుర్తించకపోవడం జరిగిందని, ఇక నుంచి వీవోఏలను సెర్ప్ సంస్థలు ఉద్యోగులుగా గుర్తిస్తూ గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా జీతాలు చెల్లించాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలకు తగ్గకుండా ప్రభుత్వం జీవో తీసుకరావాలని డిమండ్ చేశారు. అనంతరం ఏపీవోకు సంతోష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. కంచర్ల సీత, సక్కుబాయి, ప్రభావతి,స్వరూప, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# సొసైటీ ద్వారా రుణాలు పొందిన రైతులు వడ్డీ చెల్లించి రెన్యువల్ చేయించుకోవాలి

*పాల్వంచ, మార్చి 13 - ప్రభాతవార్త:*



పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ ద్వారా స్వల్ప కాలిక రుణాలు పొందిన రైతులు  ఏడు శాతం వడ్డీని చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రైతులు 13 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుందని, అందుకోసం సకాలంలో వడ్డీ చెల్లించాలని చెప్పారు. దీర్ఘకాలిక రుణాలపై పాడిగేదెలకు, ద్విచక్ర వాహనాలకు సొసైటీ ద్వారా రుణాలు ఇస్తున్నామన్నారు. సొసైటీ వైస్‌చైర్మన్ కాంపెల్లి కనకేష్, కనగాల నారాయణ, సామా జనార్ధన్‌రెడ్డి, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, బర్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపును సీజ్ చేసిన డీటీ

*ఇల్లెందు రూరల్, మార్చి 13 - ప్రభాతవార్త:*




మండలంలోని లచ్చగూడెం గ్రామంలో ఉన్న రేషన్ షాపును డిప్యూటీ తహసీల్దార్ మహేష్ సీజ్ చేశారు. రిజిష్టర్లను తనిఖీ చేయగా 14 క్వింటాళ్ల బియ్యం తక్కువ ఉండటంతో రేషన్ షాపు నంబర్ 30 200 12 గల షాపును డీటీ మహేష్ సీజ్ చేశారు. రేషన్ డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేశారు.

# టీచర్లకు సన్మానం

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త:*



మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని హేమచంద్రాపురం గ్రామంలో స్కూల్ కాంప్లెక్స్‌లో మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు. హెచ్ఎం ఎం.లీలా ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఈ నెల 24న బార్ ఎన్నికలు

*కొత్తగూడెం లీగల్, మార్చి 13 - ప్రభాతవార్త:*



ఈ నెల 24వ తేదీన బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు బార్ ఎన్నికల ప్రధాన అధికారి పలివెల గణేష్‌బాబు తెలిపారు. ఈ మేరకు సహాయ అధికారులు మెండు రాజమల్లు, జీకే అన్నపూర్ణ, పాల రాజశేఖర్‌లను నియమించారు. 2023-24 సంవత్సరానికిగాను ఈ ఎన్నికలు జరగనున్నాయి. బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, భాగం మాధవరావు, సాధిక్ పాషా, ఆర్తి మక్కడ్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

# ఈ నెల 15న మహిళల అథ్లెటిక్స్ పోటీలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, మార్చి 13 - ప్రభాతవార్త:*
ఈ నెల 15వ తేదీన మహిళల అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహిధర్ తెలిపారు. ఈ ఎంపికలలో ప్రతిభ కనపర్చిన వారికి 19వ తేదీన జరిగే ఇండియా రాష్ట్ర పోటీలకు పంపుతామని అన్నారు. ఈ పోటీల్లో 16 సంవత్సరాలు పైన వయస్సు ఉన్న మహిళలకు 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్లు పరుగు పందెం, లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్కస్, జావెలిన్ త్రో పోటీలు ఉంటాయని, మరింత సమాచారం కోసం కోచ్ నాగేందర్ - 83238616737 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# కాన్షిరాం జయంతిని జయప్రదం చేయండి

*కొత్తగూడెం, మార్చి 13 - ప్రభాతవార్త:*



ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 15వ తేదీన మాన్యశ్రీ కాన్షిరాం జయంతిని జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు తెలిపారు. ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని, మాదిగ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# హెచ్ఎం మోహన్‌లాల్‌కు సన్మానం

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త:*



మండలంలోని మైలారం గ్రామంలో ఎంపీపీఎస్ హెచ్ఎం మోహన్‌లాల్ అధ్యక్షతన అన్యువల్ డే కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాటశాలలో నాణ్యమైన విద్యాబుద్ధులు నేర్పించారు. పోటీ పరీక్షలకు కూడా కోచింగ్ ఇచ్చి గురుకుల పాఠశాలలో సీట్లు రావడానికి కృషి చేస్తున్నారని, ఆయన సేవలను కొనియాడుతూ పూర్వ ఉపాధ్యాయులు, పేరెంట్స్ అందరూ కలిసి ఆయనను సన్మానించారు. మైలారం ఎస్ఎంసీ చైర్మన్ కుంజా రాజు, ఉప సర్పంచ్ తేజావత్ లాలు, సత్యవాణి, చిరంజీవి, విజయ్, జుత్తు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

## - 8 మంది అరెస్టు ... 12 మంది పరారు

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త:*



మండలంలోని తెలగరామవరం అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై లక్ష్మీదేవిపల్లి పోలీసుల దాడి చేశారు. ఈ దాడిలో 8 మందిని పట్టుకోగా 12 మంది పరారైనట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. హేమచంద్రాపురం గ్రామానికి చెందిన గజ్జి లింగమూర్తి అనే అతను ఈ పేకాట స్థావరం నడిపిస్తున్నట్లు తెలిపారు. సుజాతనగర్, నాయకులగూడెం, కారుకొండ రామవరం, హేమచంద్రాపురం, ఎదురుగడ్డ గ్రామాలకు చెందిన వారు మక్కల వెంకటనర్సయ్య, శివ, పవన్, చెరుకురి సతీష్, చాగంటి రవి, తాటికొండ శ్రీనివాస్, శ్రీనివాస్, బుర్ర భద్రయ్యలు అరెస్టు అయిన వారిలో ఉన్నారు. ఈ దాడుల్లో చుంచుపల్లి ఎస్సై సుమన్, సుజాతనగర్ ఎస్సై తిరుపతి, ట్రాఫిక్ ఎస్సై రాజేందర్‌లు ఉన్నారు.

# ఏపీవో, డీడీలను సన్మానించిన మహిళా ఉద్యోగులు

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఐటీడీఏ భద్రాచలం కార్యాలయంలో వివిధ విభాగాలలో పనిచేయుచున్న మహిళా సిబ్బంది అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) ఇన్చార్జి ఆర్‌సిఓ(గురుకులం) డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం విజయవంతమైనందుకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవికి, ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్‌ను మహిళా ఉద్యోగులు సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ అధికారి ఆదేశానుసారం మహిళా ఉద్యోగులు కోరిన వెంటనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకోనుటకు ఆదేశించడంతో మహిళలందరూ సహకారంతో ఆటపాటలతో చాలా ఘనంగా నిర్వహించుకున్నారని, మహిళ్లలోని ఐకమత్యం, ప్రేమానుబంధాలు ఇటువంటి కార్యక్రమాల వలన అందరూ కలిసికట్టుగా ఉండి తమ యొక్క విధులను విజయవంతంగా నిర్వహించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రత్యేకంగా మహిళా దినోత్సవం రోజున కాకుండా మిగతా రోజులలో ఐటీడీఏ కార్యాలయంలో జరిపే వేడుకలను ఈ విధంగానే కలిసిమెలిసి ఉండి విజయవంతం అవ్వడానికి తమ వంతుగా కృషి చేయాలని తెలుపుతూ అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి, సంధ్య, స్వాతి, నర్సమ్మ, కుమారి, సులోచన, అరుణ, పద్మ, నాగమణి, రమణ, కృష్ణవేణి, వివిధ విభాగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

**-రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, దళితబంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సీతారామ గొప్ప పథకాలు**

**-దటీజ్ కేసీఆర్...దటీజ్ బీఆర్ఎస్**

**-రూ.65లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం**

**-అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**



*ములకలపల్లి, మార్చి 13 ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత టీఆర్ఎస్‌గా ఉన్న సమయంలో, బీఆర్ఎస్‌గా పార్టీ మారిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ఉన్నాయని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాత గంగారం పంచాయతీలో ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి వాగొడ్డుగుంపు వరకు రూ.65లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయని, బీఆర్ఎస్‌కు అవి రెండు కళ్లని మెచ్చా స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాధీముబారక్, దళితబంధు, కేసీఆర్ కిట్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులు గొప్ప పథకాలని ఎమ్మెల్యే గుర్తుచేశారు. కేసీఆర్ ఏదైనా అనుకుంటే సాధించి తీరుతారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ధీటుగా అభివృద్ధిలో ముందుండాలని కోరుకుని ఆ విధంగా చేసి చూపించారని దటీజ్ కేసీఆర్...దటీజ్ బీఆర్ఎస్ అని ఎమ్మెల్యే మెచ్చా కేసీఆర్ పాలనను కొనియాడారు. ప్రతిపక్షాలు లేనిపోని మాయమాటలు ప్రజలకు చెబుతూ నమ్మించే ప్రయత్నం చేస్తున్నాయని, జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు కేసీఆర్‌కు అండగా నిలవాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నదే కేసీఆర్ అభిమతమన్నారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి మారుమూల ప్రాంతాల్లో సైతం అభివృద్ధి చేస్తున్నాని, కేసీఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ కేసీఆర్‌కు అండగా నిలిచి సీఎం కేసీఆర్ మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ సాధించాలన్నారు.

**రెండు పడకల ఇళ్ల సముదాయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మెచ్చా :** మండల పర్యటనలో భాగంగా ములకలపల్లి వస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మార్గం మధ్యలో ఆగి పాత గంగారం వద్ద రెండు పడకగదుల ఇళ్ల సముదాయాన్ని పరిశీలించారు. అదే సమయంలో కొందరు మహిళలు అక్కడకు చేరుకుని బాత్‌రూమ్‌లకు ఒరలు వేయకుండా ఉంచడం, వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడం, రహదారి సరిగా లేదని, మంచినీటి వాల్ నడుములోతులో ప్రమాదకరంగా ఉందని ఎమ్మెల్యే మెచ్చా దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఆయన వెంటనే ఫోన్లో సంబంధిత అధికారులతో మాట్లాడి డబుల్ సముదాయం వద్ద ఎలాంటి సమస్యలున్నా వెంటనే పరిష్కరించాలని ఆదేశించడంతో మహిళలు ఎమ్మెల్యే పనితీరు పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

**బాధితునికి రూ.3లక్షల ఎల్‌వోసీ చెక్కు అందజేత :** మండల పరిధిలోని సీతాయిగూడెం పంచాయతీ సూరంపాలెం గ్రామానికి చెందిన నున్నా నాగబాబు గత కొంతకాలంగా మెడభాగంలో నరాల వ్యాధితో బాధపడుతూ వైద్యులను సంప్రదించడంతో రూ.3లక్షలు చికిత్సకు అవసరం అవుతాయని చెప్పడంతో గతంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. అయితే మండల పర్యటనలో నాగబాబు ఎమ్మెల్యేను కలవగా రూ.3లక్షల ఎల్‌వోసీ చెక్కును అందజేసి వైద్యం చేయించుకోవాలని సూచించారు. దీంతో నాగబాబు ఎమ్మెల్యే మెచ్చాకు నమస్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తొలుత మండల పర్యటనలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు, శెనగపాటి సీతారాములు, కొండవీటి రాజారావు, మాదిబోయిన సత్యనారాయణ, చేకూరి సతీస్, కోమళ్ల దుర్గాప్రసాద్, గడ్డం నతానియేల్, యువజన అధ్యక్షులు తాటి ప్రవీణ్, వెల్‌కం నాగేష్, బొంతు నందు, ఎడమ బాబూరావు, వాడే శేషగిరి, యేసుపాక వెంకటేశ్వర్లు, పొక్కిలి రాజు, సిద్దెల వెంకటేష్, రింగు బాలకృష్ణ, అనిల్, కోటి, చౌదరితో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

*ములకలపల్లి, మార్చి 13 ప్రభాతవార్త :*
నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ములకలపల్లి పోలీసులు పట్టుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై సాయి కిషోర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...ములకలపల్లికి చెందిన చెందిన ఇమ్మానియేల్‌కు చెందిన ట్రాక్టర్ ఇసుకతో వెళుతుండగా ములకలపల్లి శివారులోని దాబా హోటల్ సమీపంలో పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. అదేవిధంగా పాల్వంచకు చెందిన బాదావత్ కృష్ణ సీతారాంపురం గ్రామసమీపంలోని గుర్రాలకుంట వద్ద ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసు సిబ్బంది స్వాధీననం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ శాఖకు అప్పగించగా వారు తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు.



## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

*పాల్వంచ, మార్చి 13 - ప్రభాతవార్త:*



రామాయణ రచయిత మొల్ల జయంతి ఉత్సవాలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బాడిష శంకర్‌రావు అన్నారు. పాల్వంచలోని ఆ సంఘం కార్యాలయంలో మొల్ల జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతర శంకర్‌రావు మాట్లాడుతూ... రామాయణాన్ని సులభమైన రీతిలో తెలుగులో రచించిన మొల్ల గొప్ప రచయిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరంపల్లి వెంకట రాంమోహన్‌రావు, పురిటి వెంకటేశ్వరరావు, నిమ్మకొట్టి బిక్షపతి, సైదులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త:*
స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు రేగళ్ల పంచాయతీలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ భూక్యా సోనా శంకుస్థాపన చేశారు. పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడి వెంకటి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.




## ముస్లీం స్మశాన వాటిక హద్దుల విషయమై తహసీల్దార్‌కు వినతి

*జూలూరుపాడు, మార్చి 13 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో జమా మసీద్ కమిటీ సభ్యులు, ముస్లీం సోదరులు స్మశాన వాటిక ఆక్రమణలకు గురైన విషయమై తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. పరిధిలోని వెంగన్నపాలెం ముస్లీం స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురైందని, దానిని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని తహసీల్దార్ శారదను కోరారు. ముస్లీం కమిటీ అధ్యక్షుడు షేక్ సిద్దిఖ్, మస్తాన్, ఆయుబ్, బోలేమియా, చాంద్‌పాషా, జానీ, అక్బర్, నాగుల్ మీరా, మహబూబ్‌లు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

*కొత్తగూడెం, మార్చి 13 - ప్రభాతవార్త:*



అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు కరపత్రాలను విడుదల చేశారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లాటరీలో జరిగిన అవకతవలపై విచారణ చేపట్టాలని, ఇండ్లురాని అర్హులైన 2 వేల మంది పేదలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించి ప్రభుత్వ హామీ మేరకు రూ.3 లక్షలు మంజూరు చేయాలని అన్నారు.

## వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మార్చి 13 - ప్రభాతవార్త:*
జిల్లాలో ఉన్న డీఆర్‌డీఏ పరిధిలోని సెర్ప్‌లో పనిచేస్తున్న వీవోఏల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ ఎదుట వీవోఏల సమాఖ్య ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కలెక్టర్‌కు సమస్యలపై వినతి పత్రం అందించారు. సెర్ప్‌లో 20 ఏళ్లుగా పనిచేస్తున్న గ్రామ దీపికలు, వీవోఏలుగా పనిచేస్తున్నారని, స్వయం సహాయక సంఘాల మహిళలతో మమేకం అయి ఆర్థిక లావాదేవీలు ఉణాలు ఇప్పించడం, రికవరీలు చేయడం కోసం రేయి పగలు నిరంతరం కష్ట పడిన వేతనాలు కేవలం రూ.3900 ఇస్తున్నారి, రోజుకు కనీసం రూ.130 కూడా ఇవ్వడం లేదని, వెంటనే కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. నరాటి ప్రసాద్, ఎండీ యూసుఫ్, కనకలక్ష్మీ, షపియా, దుర్గ, పుల్లూరు అరుణ, లక్ష్మీ కుమారి, పెద్దులమ్మ, విజయ, రమాదేవిలు పాల్గొన్నారు.



# హాత్‌సేహాత్‌జోడోలో బాగస్వాములు కండి

## -నియోజకవర్గ పార్టీ శ్రేణులకు సిఎల్‌పి నేత ఆదేశం

## -16నుండి పాదయాత్రకు సిద్ధమైన భట్టివిక్రమార్క

మధిర,మార్చి13(ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న హాత్‌సేహాత్ జోడో యాత్రలో ప్రతి ఒక్క కాంగ్రెస్‌కార్యకర్త బాగస్వాములు కావాలని కాంగ్రెస్‌పార్టీకి జలసత్వాలను తీసుకువచ్చేందుకు బాద్యతగా పనిచేయాలని సిఎల్‌పినేత, మధిరశాసనసభ్యుడు మల్లుభట్టివిక్రమార్క పిలుపునిచ్చారు. సోమవారం మధిరలోని తన క్యాంపుకార్యాలయంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఏఐసిసి ఆదేశాల మేరకు తెలంగాణాలోని ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం హాజరహత్నూర్ నుండి తాను ఈనెల 16నుండి పాదయాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. 39 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈయాత్ర మొత్తం 1365 కి.మీ. కొనసాగనున్నదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు నీళ్ళు, నిధులు, నియామకాలు,తెలంగాణ ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్‌పార్టీ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఇచ్చిందని, కానీ ఆలక్ష్యాలు ఏవీ 9ఏళ్ళుగా నెరవేరడం లేదన్నారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు, అవసరాలు, ఆశయాలను కాంగ్రెస్‌పార్టీ ఎజెండాగా మార్చుకుని ముందుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న పోరాటానికి ప్రగతిశీల ప్రజాస్వామికవాదులు, మేధావులు, కవులు, కళాకారులు, తెలంగాణా కోసం పోరాడిన యోధులుతాను చేసే పాదయాత్రలో బాగస్వాములు కావాలని కోరారు. ఏలక్ష్యం కోసమైతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందో ఆలక్ష్యాలను నెరవేర్చడం కేవలం



కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటు ద్వారానే సాధ్యమవుతుందని తన పాదయాత్రలో ప్రజలకు వివరించ నున్నట్లు భట్టివిక్రమార్క తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ,లక్ష్యాలను నెరవేర్చుతుందని ఆశాభావం వ్యక్తంచేసారు. చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావావేణు, మధిర మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్, పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ, ముదిగొండ, చింతకాని, బోనకల్, ఎర్రుపాలెం మండలాల అధ్యక్షులు కొమ్మినేని రమేష్, అంబటివెంకటేశ్వర్లు, గాలిదుర్గారావు, వేమిరెడ్డిసుధాకర్‌రెడ్డిలతో పాటు 5మండలాల కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ప్రభుత్వ విఫ్ రేగా

## -అభయాంజనేయ స్వామి ఆలయం ప్రారంభించిన విఫ్ రేగా

పినపాక ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు సోమవారం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని టికొత్తగూడెంలో నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని విఫ్ రేగా ప్రారంభించారు. అనంతరం అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేగాకు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజా సేవను బాధ్యతగా తీసుకొని తమ వంతుగా ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులు కలిసి కృషి చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగా నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి రమణమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేగా ప్రారంభించారు. అనంతరం



జానంపేట పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని చెగార్శల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి కోర్స వెంకటేశ్వర్లు అనారోగ్యంతో సోమవారం మరణించాడు. విషయం తెలుసుకున్న విఫ్ రేగా మృతుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి కోర్స వెంకటేశ్వర్లు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ జెడ్పిటీసీ దాట్ల సుభద్ర దేవి, అశ్వాపురం జెడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, ఆత్మకమిఈ చైర్మన్ పొనుగోటి, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ముదునూరి రవి శేఖర్ వర్మ, డైరెక్టర్లు కొండేరు రాము, పొనుగోఇ కామేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలేటి భవాని శంకర్, పెర్టీ లైజర్ వ్యాపారులు మైత్రి వెంకటరెడ్డి, నరసింహారావు, గాదంశెటిన సుబ్రహ్మణ్యం, పచ్చిపులుసు నరేష్, కన్నెగంటి దుర్గాప్రసాద్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిఈ మెంబర రాజమల్ల సుకుమార్, బీజేవైఎం నాయకుడు గాలి వేణు, పినపాక మండల ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం -టిడిపీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశాలతో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వరరావు సూచనలతో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ పేరుతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దుమ్ముగూడెం మండలంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు సోమవారం ప్రారంభించారు. మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ .. పార్లమెంట్ నియోజకవర్గ



సమన్వయకర్త రాజునాయక్, రామచంద్రం, కో.కన్వీనర్ కొడాలి శ్రీనివాస్ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించామని, ఉమ్మడి రాష్ట్రంలో చేసిన అభివృద్ధే తప్ప ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని ఆయన అన్నారు. టిడిపి ప్రభుత్వంలో ప్రతి 4 కి.మీ లకు ఒక పాఠశాల ఉండేలా చర్యలు చేపట్టిందని, చౌకదుకాణాల్లో అన్ని రకాల నిత్యావసరుకులను అందించిందని ఆయన గుర్తుచేశారు. నిరుద్యోగ సమస్య తీరాలంటే తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కుష్టి లక్ష్మయ్య, భాస్కరాచారి, కే.వెంకటేశ్వరరావు, పూనెం గోపమ్మ, మిడియం లక్ష్మి, సీతమ్మ, భూలక్ష్మి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు .

# సమర్థవంతంగా పని చేయాలి

## -మణుగూరు ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 13:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పర్సనల్ డిపార్టుమెంటు అధికారులతోపాటు పీకే ఓసీ పర్సనల్ అధికారులు, క్లర్కులతో సోమవారం ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతం చేయడంతోపాటు ఉద్యోగ నియామక ప్రక్రియను ఎస్ఏపీ నందు ఉద్యోగుల వివరాలు నమోదు చేయాలన్నారు. అన్ని రకాల పనులను సమర్ధవంతంగా అధికారులు నిర్వహించాలని అన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ బెనిఫిట్స్ త్వరితగతిన అందజేసేలా వారి నుండి తగిన డాక్యుమెంట్స్ తీసుకోవాలన్నారు. అనంతరం రూల్స్, అపాయింట్‌మెంట్, పుట్టిన తేదీ వివరాల నమోదులో మార్పు, చేర్పులు, సవరణల కోసం పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ఎండీ మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన శివాలయానికి పూర్వవైభవం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల పరిధిలోని శివలింగాపురం గ్రామంలో గుట్టపై కొలువై ఉన్న అతిపు రాతన శివాలయంలో గత 10 సంవత్సరాల నుండి ధూప దీప నైవేద్యాలకు కూడా నోచుకోక కనీసం గుట్టపైకి వెళ్ళడానికి దారి కూడా లేదని ముళ్ళు కంచెలతో గుట్టంతా అపరిశుభ్రంగా ఉన్నదని చర్ల నృసింహా సేవా వాహిని బృందం ద్వారా విషయాన్ని తెలుసుకున్న సంస్థ వ్యవస్థాప కులు డా.కృష్ణచైతన్య స్వామి వెంటనే స్పందించి సోమవారం ఉదయం భక్తులు, గ్రామస్తులు సహాయ సహకారాలతో గుట్ట పరిసర ప్రాంతాలన్ని శుభ్రపరిచి, ఆలయానికి రంగులు వేయించి, స్వామి వారికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్యస్వామి మాట్లాడుతూ .. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని అంటారని, ఇంత మహిమాన్వితమైన శ్రీ చక్ర శివాలయంలో మా నృసింహా సేవా వాహిని బృందం ఆధ్వర్యంలో సేవలందించడం పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నామని అన్నారు. నేటి నుండి పరమశివుని వైభవం దశ దిశలా వ్యాప్తి చెందేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ధర్మ రక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. అలానే అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఆలయంలో ప్రతి రోజూ దూప దీప నైవేధ్యాలను స్వామివారికి సమర్పించాలని, మునుముందు ధూప దీప నైవేధ్యాలకు ఇతర సేవా కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకం లేకుండా సంస్థ ఆధ్వర్యంలో సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తేగడ శివాలయం ప్రధాన అర్చకులు భవాని ప్రకాష్‌స్వామి, సత్యనారాయణపురం ఆంజనేయ స్వామి ఆలయం ప్రధాన అర్చకులు విశ్వనాధశర్మ, గ్రామసర్పంచ్ పుల్లయ్య, చర్ల మండలం నృసింహా సేవా వాహిని సభ్యులు లీలాంజనేయ వర్మ, సాంబయ్య, సాయిరాం, కూరపాటి వీర్రాజు, జనార్ధన్, రవికిరణ్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ఎంపీ పొంగులేటి వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 13 ప్రభాతవార్త:




సత్తుపల్లి నియోజకవర్గం ఆత్మీయ సమావేశంలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ లు సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిపై నిందలు వేసే స్థాయి పొంగులేటికి లేదని, పెయిడ్ ఆర్టిస్టులతో సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని, అవాక్కులు, చవాక్కులు పేలుతున్న ఈ చౌకబారు నాయకులకు రానున్న ఎన్నికల్లో ప్రజలు శాశ్వతంగా చరమగీతం పాడనున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, గత కొద్ది రోజులుగా పొంగులేటి వ్యవహార శైలితో ఆయనపై నమ్మకం పెట్టుకున్న నాయకులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. కేవలం తనకున్న ఆర్థిక బలంతోనే రాజకీయాలు చేస్తున్నారని, ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పొంగులేటికి ఉన్న గుర్తింపు ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, రాష్ట్రంలో కేసీఆర్ అనేక అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదన్నారు. జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మాట్లాడుతూ.. 75 వసంతాలు పూర్తి చేసుకున్న స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వం కూడా దళితుల గురించి ఆలోచించలేదని, సీఎం కేసీఆర్ దళితుల ఆత్మగౌరవానికి అద్దం పట్టే విధంగా దళితబంధు కార్యక్రమానికి శ్రీకారం చుడితే అది చూసి ఓర్వలేని కొంతమంది మతిభ్రమించి మాట్లాడడం దళితులపై వారికున్న ఆలోచనలకు నిదర్శనమని తెలిపారు. కేవలం దళితులు ప్రాధాన్యత, ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గం ప్రయత్నం చేస్తున్న శ్రీనివాసరెడ్డికి జిల్లా రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఉమా మహేశ్వరరావు, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం కొనండి.. సంపదను పెంచుకోండి

- ప్రముఖ టీవీ యాంకర్ రేష్మీ
- లక్ష్మీ శ్రీనివాస జ్యూయలరీస్ షోరూమ్ ప్రారంభించిన మంత్రి పువ్వాడ అజయ్
- ఖమ్మంలో బంగారంతో మెరిసిన రేష్మీ
- భారీగా తరలివచ్చిన జన సందోహం

ఖమ్మం, మార్చి 13 ప్రభాతవార్త:





ఖమ్మంలోని ఇల్లందు క్రాస్‌రోడ్డులో నూతనంగా నిర్మించిన లక్ష్మీ శ్రీనివాస జ్యూయలరీస్ షోరూమ్‌ను నటి, ప్రముఖ టీవీ యాంకర్ రేష్మీతో కలిసి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ప్రముఖ నగల వ్యాపారి దుగ్గి శ్రీనివాసరావు నూతనంగా నిర్మించిన వెండి, బంగారు ఆభరణాల షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జనం భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా రేష్మీ మాట్లాడుతూ.. సమాజంలో గౌరవంగా ఉండాలంటే బంగారం ఎంతో ముఖ్యమని, అటువంటి బంగారాన్ని ప్రతి ఒక్కరూ కొనుగోలు చేసి తమ సంపదను పెంచుకోవాలని అన్నారు. గత 25 సంవత్సరాలుగా వెండి, బంగారు ఆభరణాల వ్యాపారం చేస్తున్న ప్రముఖ వ్యాపారి దుగ్గి శ్రీనివాసరావు సారథ్యంలో నూతనంగా జ్యూయలరీస్ షోరూంను నిర్మించడం అభినందనీయమన్నారు. నమ్మకానికి, నాణ్యతకు మారుపేరుగా ఉన్న లక్ష్మీ శ్రీనివాస జ్యూయలరీస్ మరో అడుగు ముందుకు వేసి ప్రజల ముందుకు రావడం విశేషమన్నారు.

ప్రముఖ నగర వ్యాపారి దుగ్గి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కస్టమర్ల ఆశయాలకు, అభిరుచులకు అనుగుణంగా వేలాది డిజైన్లతో రూపొందించిన సరికొత్త వెండి, బంగారు నగల ఆభరణాలు తమ షోరూంలో ఉన్నాయని అన్నారు. మీ సంపదను నగలపై పెట్టడం ద్వారా మరింత రెట్టింపు అయ్యే అవకాశం ఉందని కస్టమర్లకు విజ్ఞప్తి చేశారు. తాము ఇచ్చే ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నటి రేష్మీ, వ్యాపారి యాజమాన్య కుటుంబ సభ్యులతో కలిసి గున్నా గున్నా మామిడి అనే పాటకు స్టెప్పులేసి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.






## పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 13 ప్రభాతవార్త:



మున్సిపల్ సిబ్బందికి పెండింగ్ ఏరియర్స్ చెల్లించడంలో వైరా పురపాలక సంఘం కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని, వెంటనే సిబ్బందికి రావాల్సిన సొమ్మును చెల్లించాలని కోరుతూ సోమవారం సీపీఐ వైరా ఖమ్మంజిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, ఏఐటీయూసీ మున్సిపల్ కార్మికం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు సీపీఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావులు, పురపాలక సిబ్బందితో కలిసి గ్రివెన్స్‌డేలో అడీషనల్ కలెక్టర్ స్నేహలత మొగిలి, జాయింట్ కలెక్టర్ రఘునందన్‌రావులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్ ఏరియర్స్ 24 వేలకు పెంచాలని, ఏళ్లు గడిచినా సిబ్బంది ఎదురు చూస్తున్న ఏరియర్స్ సొమ్ము అందక గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య రక్షణ పరికరాలు అందించడం లేదని, ఈఎస్ఐ గుర్తింపు కార్డులు, క్యాజువల్ సెలవులు, పండుగ సెలవులు క్రమం తప్పకుండా అమలు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం సమితి సభ్యులు మధు, వైరా పురపాలక సంఘం ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 13 ప్రభాతవార్త:




కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలోని ఇండస్ట్రీయల్ ఏరియాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి . రామయ్య మాట్లాడుతూ.. గత నాలుగు నెలల నుండి గ్రామ పంచాయతీ కార్మికులు జీతాలు లేక పండుగ సమయంలో వారి కుటుంబాలు పస్తులు ఉంటున్నారని అన్నారు. గ్రామాలను శుభ్రపరిచి ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి కారకులైన పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వేతనాలు అందక కొంతమంది కార్మికులు ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల కష్టాలను గుర్తించి వేతనాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు బొమ్మకంఇ రమేష్, సాగర్‌రెడ్డి, సోందు, మన్సూరు, వెంకటరెడ్డి, సత్యనారాయణ, శ్రీను, శంకర్, రాము, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల నిరాహార దీక్ష వాయిదా

ఖమ్మం, మార్చి 13 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఈనెల 14న తలపెట్టిన నిరాహార దీక్షను వాయిదా వేసినట్లు ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులు గోళ్ల రాధాకృష్ణమూర్తి, గుమ్మడవెల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు వేణుగోపాలరావులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉండడంతో పోలీస్ కమీషనర్ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఖమ్మంలో తలపెట్టే నిరాహార దీక్ష తేదీలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.




## కంటి వైద్య పరీక్షలు

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 13:



మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 15 మందికి శుక్లాలు ముదిరినందున ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించనున్నట్లు మణుగూరు నేత్ర వైద్య అధికారి జి.సంజీవరావు తెలిపారు. ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ కొరకు ఖమ్మం రిఫర్ చేయనున్నట్లు ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సునిల్ తెలిపారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత పుట్టిన రోజు వేడుకలు

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 13:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో పీవీ కాలనీ జయశంకర్ సార్ భవన్ టీబీజీకేఎస్ కార్యాలయం నందు సోమవారం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్ఎన్ వర్మ, సీహెచ్‌వీరెడ్డి, సీహెచ్ అశోక్, ఆయా గనులు, డిపార్టుమెంట్ల పిట్ సెక్రటరీలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ టీడీపీ

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 13:

మణుగూరు మండలంలో ఇంటింటికీ టీడీపీ బొట్టు పెట్టు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ తాతా మధవీ, చందా మధు, పసునూరి సీత, చావా శ్రీదేవి, పురిటి విజయలక్ష్మి, ధర్మరాజుల శంకర్, సరిత, అనసూయ, ప్రభావతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి ప్రాధాన్యత

**-కోల్ ట్రాన్స్‌పోర్టు నిరాటంకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణరావు**



మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 13:

పని ప్రదేశాల్లో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తూ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఆయన పీకే ఓసీ, కేసీహెచ్‌పీలను సందర్శించి వ్యూ ఫాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీత ప్రక్రియ పరిశీలించారు. తర్వాత కేసీహెచ్‌పీలో కోల్ ట్రాన్స్‌పోర్టు పరిశీలించి ఎలాంటి బ్రేక్ డౌన్ లేకుండా కోల్ ట్రాన్స్‌పోర్టు చేయాలన్నారు. అనంతరం ఆయా గనులు, విభాగాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నాణ్యత ప్రమాణికంగానే వ్యాపార అభివృద్ది జరుగుతుందన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తితోపాటు నాణ్యతకు సమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మణుగూరు ఏరియాకు నిర్దేశించిన లక్ష్యం 116లక్షల టన్నుల ఉత్పత్తి అధిగమించాలన్నారు. ప్రతి రోజు నిరాటంకంగా రోడ్డు, రైల్వే మార్గాన కోల్ ట్రాన్స్‌పోర్టు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం భారీ యంత్రాలకు మరమ్మత్తులు చేసుకుంటూ ఉత్పత్తికి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. యంత్రా పని గంటలు 14 గంటల నుండి 18 గంటలకు పెంచాలన్నారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీవో లక్ష్మీపతిగౌడ్, ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, వీరభద్రుడు, సురేష్, రవీందర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంజనీరింగ్ అధికారులతో ప్రభుత్వ విప్ రేగా సమీక్ష సమావేశం

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 13:

ఈ నెల 14న అన్ని ప్రభుత్వ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో ప్రభుత్వ విపన, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌస్ నందు అన్ని ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులు సకాలంలో హాజరు కావాలని సోమవారం ఆయన కోరారు.

## ఇసుకర్యాంపుల వద్ద ట్రెంచ్‌లు తవ్వించిన రెవెన్యూ అధికారులు

అశ్వాపురం,మార్చి13,(ప్రభాతవార్త).



మండల పరిధిలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన అమ్మగారిపల్లి, చింతిర్యాల, అమెర్దా ఇసుకర్యాంపుల నుండి రాత్రివేళలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్న విషయంతెలుసుకున్న తహశీల్దార్ ఎం.ఎ రాజు సోమవారం ఇసుకర్యాంపులకు వెళ్ళే దారులలో ట్రెంచ్‌లు తవ్వించారు. చింతిర్యాల ఇసుకరీచ్ కాలపరిధి ముగియడంతో సొసైటీసభ్యులు రెన్యూవల్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. గోదావరిలో నీటిమట్టం పూర్తిగా తగ్గిపోవడంతో ఇదే అదునుగా భావించిన ట్రాక్టర్ యజమానులు ఇసుక అక్రమదందాకు పూనుకున్నారు.

## ఈ నెల 21న మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో తుది ఎంపికలు

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం, (ప్రభాతవార్త) :



పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్మించబడుతున్న(02) మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని(బాలురు), కాచేనపల్లి(బాలికలు) నందు 2023-24 విద్యా సంవత్సరంగాను 05 తరగతి ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశాలకు, జిల్లా స్థాయి ఎంపికలలో బ్యాటరీ టెస్ట్(9 అంశాల) నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు ఈనెల 20వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థులు, 21వ తేదీన ఖమ్మం జిల్లాకు చెందిన విద్యార్థులకు తుది ఎంపికలు నిర్వహించబడునని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున జిల్లా స్థాయి నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తల్లిదండ్రులు, సంబంధిత ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించి పైన తెలిపిన తేదీలలో విద్యార్థి యొక్క కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్, రెండు ఫోటోస్‌తో ఎంపికలకు హాజరుకావాలని ఆయన అన్నారు. ఇంకా ఏమైనా పూర్తి వివరాల కొరకు ఆర్.రమాదేవి, ఉప సంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం కృష్ణ నాయక్, ఉప సంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ ఖమ్మం, డాక్టర్ ఎం.వీరానాయక్, స్పోర్ట్స్ ఆఫీసర్ గిరిజన సంక్షేమ శాల ఐటీడీఏ భద్రాచలం చరవాణి నెంబర్ 8978477345, 9440154345 నెంబర్లను సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

# డెంగ్యూతో భయాందోళనలో అమెర్దా గ్రామవాసులు

అశ్వాపురం,మార్చి13,(ప్రభాతవార్త).

డెంగ్యూ విజృంభిస్తుండటంతో అమెర్దా గ్రామస్తులు భయాందోళనలో బిక్కుబిక్కుమంటున్నారు. గ్రామంలోవున్న ఐదు బజార్లలో ఇప్పటికే మూడుబజార్లలో డెంగ్యూ సోకగా,ఇరువురు మృతిచెందారు. శనివారం విద్యార్థి బర్ల కిరణ్ మృతిచెందగా,ఆదివారం నక్కా శ్రావణి(34) మృతిచెందింది.దీంతో సోమవారం జేసీబీ,దోజర్ ట్రాక్టర్ల సహాయంతో చెత్త, చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ చల్లించారు. నిల్వవున్న నీటిని తొలగించారు.డీపీఓ,స్థానిక తహశీల్దార్ ఎం.ఎ రాజు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి,వైద్యశిబిరాన్ని



సందర్శించారు. మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది గ్రామంలో రెండోరోజు వైద్యశిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి సంకీర్తన,జిల్లా మలేరియా కో ఆర్డినేటర్ వి క్రిష్ణయ్య, సీహెచ్ఓ కాంతమ్మ,హెచ్‌వీలు ఝాన్సీ,రాజమ్మ,సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యా నాయక్,హెచ్‌ఏలు కిరణ్,రాజేష్,మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది,ఆశాలు పాల్గొన్నారు.

**వైద్యాధికారిణి వివరణ :** గ్రామంలో మృతిచెందిన కిరణ్ బ్లడ్ ఇన్‌ఫెక్షన్, జాండిస్‌తో, శ్రావణి కడుపులో గడ్డలు పగిలి ఇన్‌ఫెక్షన్‌తో మరణించిందని తెలిపారు.వారు డెంగ్యూతో మరణించినట్లు అపోహ చెందవద్దని,గ్రామంలో వైద్యశిబిరం ఇంకా వారంరోజులు కొనసాగుతుందని, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా వెంటనే వైద్యఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

# మూలమలుపులో పొంచి ఉన్న ప్రమాదం

- రహదారిపైనే ఆక్రమణతో వ్యాపారాలు- పార్కింగ్ స్థలం లేక ద్విచక్ర వాహనదారుల అవస్థలు- నిత్యం బొగ్గు లారీలతో రద్దీగా ఉండే సెంటర్



ఇల్లెందు, ప్రభాతవార్త : నిత్యం బొగ్గు లారీలతో రద్దీగా ఉండే కూడలిలో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఉన్న ఇరుకు రోడ్డుపైనే ఆక్రమణలతో వ్యాపారాలు పెట్టించి సొమ్ము చేసుకుంటుండంతో ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను ఎక్కడ పార్కింగ్ చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పండుగలు, సోమ, శని వారాలు వచ్చాయంటే ఈ సెంటర్ మొత్తం రద్దీగా ఉండటంతో రహదారిని దాటడమే కష్టంగా మారుతుంది. కూడలిని విస్తరణ చేస్తే తప్ప మరో మార్గం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండల కేంద్రంలోని పరిస్థితి. ఇల్లెందు-కొత్తగూడెం ప్రధాన రహదారిలోని కోయగూడెం ఉపరితలగనికి వెళ్లే మార్గం బోడు రోడ్డు సెంటర్ పరిస్థితి. గతంలో సింగిల్ రోడ్డుగా ఉన్న సమయంలో సింగరేణి సేఫ్ నిధులతో టేకులపల్లిలోని బోడు రోడ్డులో ఒక కిలోమీటర్ వరకు రెండు వైపులా సైడ్ డ్రైన్ నిర్మించారు. ఆ సమయంలో సింగరేణి, రోడ్లు భవనాల శాఖ అధికారులు ముందు రవాణాకు ఇబ్బందిగా ఉండకుండా ఉండేందుకు రెండు వైపులా ఏభై అడుగుల మేర తీసి సైడ్ డ్రైన్ నిర్మించేందుకు సన్నాహాలు చేస్తే, నివాస గృహాలకు ఇబ్బంది ఏర్పడుతుందని అప్పటి ప్రజాప్రతినిధుల వత్తిడితో అధికారులు రెండు వైపులా ముప్పై అడుగుల మేర సైడ్ డ్రైన్ నిర్మించారు. ఆ తర్వాత కాలానుగుణంగా రహదారి రద్దీ పెరిగింది. ఇంతలో మళ్లీ బోడు రోడ్డు సెంటర్ నుంచి దాస్‌తండా వరకు ఇరుకు రహదారిలోనే డివైడర్ మంజూరీ కావడంతో సగం మేర ఆ పనులు పూర్తయ్యాయి. ఇప్పుడు మరింత వాహన రాకపోకలకు ఇబ్బంది ఏర్పడటం మొదలైంది. రహదారి మధ్యలో ఐదు అడుగుల మేర డివైడర్ నిర్మించడంతో ద్విచక్ర వాహనాలే కాకుండా ఇతర వాహనాలు పార్కింగ్ చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ముఖ్యంగా బోడు రోడ్డు సెంటర్లో వాహనాలు ఇల్లెందు వైపు, కొత్తగూడెం వైపు తిరిగి వెళ్లాలంటే ప్రమాదం పొంచి ఉంది. అక్కడే రెండువైపులా ఇప్పుడున్న డ్రైనేజీ దాటి ఆక్రమణలు చేసి వ్యాపారాలకు అద్దెకు ఇస్తుండటంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఏమైనా కొనుగోలు చేసేందుకు దుకాణాల్లోకి వెళ్లి వచ్చేలోపు రోడ్డుపై వాహనం ఉందని పోలీసులు ఫోటోలు తీస్తుండటంతో వాహనదారులు లబోదిబోమంటున్నారు. రహదారిని ఆక్రమించిన వారిపై చర్యలు లేకుండా పార్కింగ్ స్థలం చూపించకుండా ఫోటోలు తీస్తుండటంతో ప్రజలు ఒకింత ఇబ్బంది పడుతున్నారు. ఇదే ప్రాంతంలో ఆర్టీసీ బస్సులతో పాటు, ఆటోలు కూడా నిలవడంతో ప్రయాణ ప్రాంగణం లేక ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే మహిళలు మూత్రశాలలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం బోడు రోడ్డు సెంటర్‌ను విస్తరించి బస్ సెల్టర్‌తో పాటు, మూత్రశాలలు నిర్మించడం, వాహనాలకు పార్కింగ్ స్థలం నిర్ణయిస్తే ఇబ్బందులు తొలగుతాయని మండల ప్రజలు కోరుతున్నారు. ఇల్లెందు పట్టణం శివారు సుభాష్‌నగర్ పంచాయతీ పరిధిలోని సెంటర్‌లాగా విస్తరణ చేసి ఎటు వాహనాలు అటుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రజాప్రతినిధులపై ఉంది.

### రోడ్డుపైనే దుకాణాలు..

టేకులపల్లిలోని బోడు రోడ్డు సెంటర్లో దుకాణాలు రోడ్డుపైకి సొచ్చుకొచ్చాయి. ఒకవైపు మూలమలుపులోనే కొత్తగూడెం వెళ్లే ఆటోల అడ్డా కూడా ఇదే కావడంతో పదుల సంఖ్యలో ఆటోలు గుమిగూడి మూలమలుపులో ఇబ్బందిని సృష్టిస్తున్నాయి. మరోవైపు తారు రోడ్డుకు ఆనుకొని కూరగాయలు, కంకులు, తినుబండారాల వ్యాపారాలు ఏర్పాటు చేయడంతో పెద్ద లారీల డ్రైవర్లకు మూలమలుపులో ఎటు నుంచి ఏ వాహనం వస్తుందో గుర్తించే పరిస్థితి లేకుండా పోయింది. దీనితో తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. గతంలో ఇదే ప్రాంతంలో పోలీసులు ఒక కానిస్టేబుల్‌ను నియమించి ఇబ్బంది లేకుండా చూసే వారు. ఇప్పుడు వాహనం నిలిపితే ఫోటో తీసుకొని వెళ్తుండటంతో ద్విచక్ర వాహనాలతో పాటు, మిగతా వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మూలమలుపులను విస్తరిస్తే తప్ప మరో మార్గం లేదనే చెప్పొచ్చు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా అవసరాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే మూలమలుపులో ప్రమాదాలు జరిగే పరిస్థితి పొంచి ఉంది.

## పదో తరగతి విద్యార్థిపై ఉపాధ్యాయుని ప్రతాపం



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు పట్టణంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు విద్యార్థిని కొట్టడంతో ఆ విద్యార్థి కుడి చేతి రెండో వేలు విరిగిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఇల్లెందు పట్టణంలో మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సురేష్ అనే ఉపాధ్యాయుడు పదో తరగతి చదువుతున్న పుష్పక్ పాసి అనే విద్యార్థి వెనుక ఉన్న తన స్నేహితుడు పిలవడంతో వెనుక వైపుకు చూడటంతో మాట్లాడుతున్నాడని, ప్యాడ్‌తో కొట్టడంతో అతని కుడి చేయి రెండో వేలు విరిగింది. విషయం తెలుసుకున్న ఆ విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి తమ కుమారున్ని ఎందుకు కొట్టారని ఉపాధ్యాయుని్ని అడగగా పొంతన లేని సమాధానం చెబుతూ కొడితే ఏమౌతుందని తిరిగి ఎదురు ప్రశ్నించాడు. అనంతరం తల్లిదండ్రులు ఆ విద్యార్థిని ఆస్పత్రికి తీసుకెళ్లి ఆ చేతి వేలు ఎక్స్‌రే తీయించగా, వేలు విరిగిందని, 21 రోజులు రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించారు. కాగా పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 4న ప్రారంభం కానున్నాయి. ప్రీఫైనల్ పరీక్షలు ఉండటంతో తమ కుమారుడు పరీక్షలు ఎలా రాస్తాడని స్కూలు ప్రిన్సిపాల్‌ను సంప్రదించగా చిన్న దెబ్బనే కదా దీనికి ఎందుకు ఇంత పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని తల్లిదండ్రులతో నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో తల్లిదండ్రులతో ప్రిన్సిపాల్‌కు మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.

## నేటి సమాజం 'మొల్ల' ను ఆదర్శంగా తీసుకోవాలి



రాయణ, రంగారెడ్డిజిల్లా టీకేఎస్ ప్రధాన కార్యదర్శి రావులపోలు ప్రకాష్, హైదర్‌ఘాట్ ప్రెసిడెంట్ రాజు, వీరేశం, నాగరాజు పాల్గొన్నారు.

సత్తుపల్లి,మార్చి 13, ప్రభాతవార్త: వాల్మీకి రచించిన రామాయణాన్ని తెలుగులో కేవలం 5 రోజులలో అనువదించిన మహా ప్రజ్ఞానశాలి,కవయిత్రి మొల్లమాంబ అని ఆమెను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలని కుమ్మరి సంఘం 880/2014 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరు అనీల్ కుమార్ అన్నారు. కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ పై ఉన్న మొల్ల మాంబ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ సమాజిక వర్గంలో విశేష సేవలదించిన వారికి, మేథావులకు రచయి తలకు మొల్ల పేరున అవార్డులు అందించాలని మరియు ప్రభుత్వం అధికారికంగా మొల్ల జయంతి, వర్థంతిలను జరపడంతో పాటు ప్రపంచ మహిళా దినోత్సవాన్ని కూడా అధికారికంగా నిర్వహించా లని అనీల్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ భవనాలకు, పథకాలకు, సంస్థలకు మొల్ల పేరు పెట్టాలని, మహిళా విశ్వ విద్యాలయాలకు కూడా మొల్ల పేరు పెట్టాలని, జయంతి కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి సంఘం అడ్వైజర్ టి. యాదగిరి, మల్కాజగిరికుమార్, పి. సత్యనా




## రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ



ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణ మైనారిటీ గురుకులాల సెక్రెటరీ బి.షఫిఉల్లా జన్మదినం సందర్భంగా ఇల్లెందు మైనారిటీ గురుకుల కళాశాల పీడీ నజీముద్దీన్ సోమవారం ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు, జ్యూస్‌లు పంపిణీ చేశారు. సుమారు 80 మంది రోగులు, గర్భిణీలు, ఆశా కార్యకర్తలకు ఆయన అందజేశారు. అదే విధంగా మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులకు ప్రత్యేకమైన వంటలు సొంత ఖర్చులతో చేయించి వడ్డించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ముదాసీర్ హుస్సేన్ మాట్లాడుతూ గురుకులాలు ప్రారంభైన నాటి నుంచి ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాలల్లో, కళాశాలల్లో వసతులు కల్పన విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారని తెలిపారు. నజీముద్దీన్ మాట్లాడుతూ షఫీఉల్లా దీర్ఘాయుష్షు ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ముదాసీర్ హుస్సేన్, కళాశాల కోఆర్డినేటర్ కొండలరావు, హరీష్, గౌస్, పేరెంట్స్ సమీయుల్లా, నాగేష్, విజయ్, పీడీ నజీముద్దీన్ పాల్గొన్నారు.

## చైన్‌మెన్, హెడ్ చైన్‌మెన్ పోస్టుల పరీక్షల నిర్వహణ

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ఏరియాలో ఖాళీగా ఉన్న హెడ్ చైన్‌మెన్, హెడ్ చైన్‌మెన్ పోస్టులకు సోమవారం రాత పరీక్ష, ప్రాక్టికల్ పరీక్షను ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఏరియాలో ఖాళీగా ఉన్న ఒక హెడ్ చైన్మన్ పోస్టుకు ఇద్దరు దరఖాస్తు చేసుకోగా, చైన్ పోస్టు ఒక్కటి ఉండగా, ఒక్కరే దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎంపిక కమిటీ చైర్మన్ ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం (ఎంవీటీసీ) విజయభాస్కర్, సర్వే అధికారి బాలాజీ నాయుడు, శాంసన్ పాల్గొన్నారు.

## 15న వాహనాల లక్కీడ్రా

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ఏరియాలోని గనులు, విభాగాలలో ఆరు వాహనాల టెండర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 15న లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఫిబ్రవరి నెలలో ఆరు వాహనాలకు టెండర్ల కోరుతూ ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. అట్టి ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలో టెండర్ కమిటీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో 15వ తేదీ సాయంత్రం మూడున్నర గంటలకు డ్రా తీసి టెండర్ దారులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు.

## ఇల్లెందు ఏరియాలో ఆడిట్‌పై సమీక్ష



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా పరిధిలో రీజియన్ ఆడిట్ కమిటీ సమావేశంలో జీఎం కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్లలో చేపట్టిన తనిఖీలు రూపొందించిన ఆడిట్ నివేదికలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆడిట్ అధికారులు మాట్లాడుతూ గనులు, డిపార్ట్‌మెంట్లలో కంపెనీ నిబంధనలు పాటిస్తున్నారా లేదా తరచుగా తనిఖీ చేస్తూ యాజమాన్యం దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి జీఎం పి.శ్రీనివాసు, ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ బి.రామచంద్ర, ఎస్ఈ క్రిస్టఫర్, క్వాలిటీ మేనేజర్ యూసుఫ్, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయరెడ్డి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# అశ్వారావుపేటకు త్వరలో డిగ్రీ కళాశాల

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అశ్వారావుపేటలో త్వరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాల్వంచ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు సోమవారం పేటలో పర్యటించి అనంతరం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే మెచ్చా ఇటీవల నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులకు నిధులు తేవడం జరిగింది. అదే సమయంలో సిఎం కెసిఆర్‌ను కలుసుకున్న



మెచ్చా అశ్వారావుపేట విద్యార్థులు డిగ్రీ విద్యకై సత్తుపల్లి వెళ్ళి చదువుకోవాల్సి వస్తుందని వివరించి కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో సిఎం నుండి అధికారులకు ఆదేశాలు అందడంతో పాల్వంచ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్న అయ్యప్ప, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ రాంబాబులు కళాశాల ఏర్పాటుకు వసతులు పరిశీలించి నివేదిక ఉన్నతాధికారులు పంపించారు. ఇదే క్రమంలో మెచ్చాను కలుసుకోగా కళాశాలకు సుమారు 10 ఎకరా స్థలం కావల్సి ఉండగా తహశీల్దార్‌తో మాట్లాడారు. కళాశాలకు సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా పెట్టాలని ప్రపోజ్ చేశారు.

# పది విద్యార్థుల వీడ్కోలు సమావేశాలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాలు సోమవారం ఘనంగా జరిగాయి.







ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిదిగా హాజరైన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశ్యంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పాఠశాలలు, గురుకులాలను నిర్వహిస్తుందని అన్నారు. నాణ్యమైన భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో హైస్కూల్ హెచ్ఎం నర్సింహారావు, మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత, యుఎస్ ప్రకాషరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాలయాలే దేవాలయాలు

### -ఘనంగా శ్రీనిధిలో మదర్స్‌డే

**మధిరటౌన్,మార్చి13(ప్రభాతవార్త**
దేశభవిష్యత్‌కు అవసరమైన మానవవనరులను అందించే విద్యాలయాలే అధునిక దేవాలయాలని, విద్యార్థులు ప్రాధమిక స్థాయి నుండే విద్యపట్ల లక్ష్యంను ఎంచుకుని ముందుకుసాగితే ఉన్నతశిఖరాలను అధిరోహించడం సాధ్యమని శ్రీనిధి కాన్సెప్ట్‌స్కూల్ కరస్పాండెంట్ బి.అంజన్‌బాబు అన్నారు. సోమవారం ఆత్కూరు గ్రామంలోని శ్రీనిధిపాఠశాలలో మదర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలానుగునంగా విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగునంగా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, మన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తుచేస్తూ తాము విద్యాభోదనను అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఇంటర్‌నెట్ వ్యవస్థతో అధునిక పోకడలకు వ్యసనాలకు విద్యార్థులు ఆకర్షితులౌతున్నారని, విద్యార్థుల ప్రవర్తనను తల్లితండ్రులు నిత్యం పరిశీలించాల్సిన అవసరం , ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాల్సిన బాద్యతను నిర్వహించాల్సిన



ఆవశ్యకతను ఆయన వివరించారు. కార్యక్రవంలో బాగంగా ప్రతిభచూపిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అలరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు,,డైరెక్టర్ చందు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మాతాశిశు సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి

### -శిబిరంలో చైర్‌పర్సన్ మొండితోకలత

**మధిరటౌన్,మార్చి13(ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో మాతాశిశు సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నదని మున్సిపల చైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో దెందుకూరు పిహెచ్‌సి వైద్యాధికారి పృధ్వి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్యరక్ష కార్యక్రమంలో బాగంగా వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్బంగా ఆమె



మాట్లాడుతూ మహిళాదినోత్సవాన్ని పురష్కరించుకుని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ప్రత్యేకంగా మహిళల ఆరోగ్యరక్షకై శిభిరాలను నిర్వహించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారత, ఆరోగ్య సంబంధం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి దేశంలోని రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్‌లు గద్దలమాధురి, నునావత్ మాధవి,మున్సిపల్ కమీషనర్ అంబటిరమాదేవి, మెప్మా సివో ఉపేంద్రమ్మ, హెచ్ఎ,రేవతి, పిహెచ్‌సి వైద్యులు గోలిరమాదేవి, హెల్త్‌విజిటర్ కౌసల్య,ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశాకార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి చూపు కోసం కంటివెలుగు

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 13, ప్రభాతవార్త**
కంటి చూపు అనేది మనిషికి ఎంతో అవసరమని, కంటి చూపు కోసం ప్రభుత్వం క ంటివెలుగు పథకం ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసికళ్ళజోళ్ళు పంపిణీ చేస్తుందని యర్రగుంట ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి తన్మయి అన్నారు.సోమవారం రాజాపురం ఆరోగ్య ఉప కేంద్రమునందు ఏర్పాటు చేసిన కంటివెలుగుపరీక్షా కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. గత తొమ్మిది రోజుల కొనసాగుతున్నఈ పరీక్షా కేంద్రంలో 1450 మందికి పరీక్షలు చేయటం జరిగిందని,



అవసరమైన వారికి కళ్ళజోళ్ళు అందజేయటం జరుగుతుందన్నారు.

## ఘనంగా కవిత జన్మదిన వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, మార్చి 13 ప్రభాతవార్త:**
భారత జాగృతి అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కుమార్తె కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను సోమవారం పేటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక భగత్‌సింగ్ సెంటర్‌లో భారత జాగృతి యువజన కన్వీనర్ చిక్కం గోపాల కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. ఈక్రమంలో కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలి కిరణ్, సోమిని రాజా రమేష్, యుఎస్ ప్రకాషరావు, గాడిచర్ల ఏసు, మోహన్, కాంతారావు, సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్లపల్లి సమీప అటవీ ప్రాంతంలో అడివికి నిప్పు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 13 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఊట్లపల్లి సమీప వినాయకపురం అటవీ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా అడివికి నిప్పు అంటుకుంది. రోడ్డు పక్కన ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో దావానంలా వ్యాపించింది. సమాచారం అందుకున్న అశ్వారావుపేట అగ్నిమాపక శాఖ, ఊట్లపల్లి పంచాయతీ ట్రాక్టర్‌ల ఆధ్వర్యంలో మంటలను అదుపు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి,

## నేడు పేటలో మంత్రి పువ్వాడ పర్యటన



**అశ్వారావుపేట టౌన్, మార్చి 13 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నేడు(మంగళవారం) అశ్వారావుపేటలో పర్యటించనున్నారు. ముందుగా మండలంలోని జమ్మిగూడెం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని పువ్వాడ ప్రారంభించనున్నారు. అనంతరం అశ్వారావుపేటలో ఆర్‌టిఎ సబ్‌యూనిట్ ఆఫీస్‌ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించనున్నారు. కాగా సోమవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రి పర్యటన నేపధ్యంలో ఆర్‌టిఎ కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలించారు.

## అస్కార్ అవార్డు దక్కడం పట్ల సంబురాలు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 13 ప్రభాతవార్త:**
భారత సినిమాకు అస్కార్ అవార్డు దక్కడం పట్ల పేటలో సోమవారం సంబురాలు చేశారు. వడ్డెరబజార్‌లో యువకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కేక్ కట్‌చేశారు.



ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తీయడానికి చిత్రబృందం పడ్డ కష్టాలు వివరిస్తూ నేడు భారతదేశానికి తెలుగు సినిమాకు మంచి పేరు రావడం గొప్పవిషయమని అన్నారు. ఇందుకు గాను చిత్రబృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల భారతి, యుఎస్ ప్రకాష్, తోకల హరీష్‌గుప్త, నాగముత్యం, చిలకరాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి: నున్నా

**22న వైరాలో జరిగే జన చైతన్యయాత్ర సభను జయప్రదం చేయండి**




వైరా, మార్చి13,(ప్రభాతవార్త): ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా వైరా పట్టణంలో మార్చి22న జరిగే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం వైరాలో బోడేపూడి భవన్‌లో మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వలన ఉత్పత్తి రంగంలో పనిచేస్తున్న కార్మిక, కర్షకులను వ్యవసాయం నుండి దూరం చేస్తుందని, కార్పొరేట్ వ్యవసాయ క్షేత్రాలకు సబ్సిడీ ఇస్తున్న కేంద్రం చిన్నసన్నకారు రైతులను కేంద్రం మోసం చేస్తుందని అన్నారు. మార్చి17వ తేదీన హన్మకొండలో ప్రారంభమైన యాత్ర 22కు వైరా చేరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, నాయకులు బోడపట్ల రవీందర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్‌రావు, సంక్రాంతి పురుషోత్తంరావు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



వైరా, మార్చి13,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు కేంద్రాన్ని సోమవారం వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉదయలక్ష్మి ఏర్పాటు చేసిన మహిళా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే రాములునాయక్ హాజరై ప్రభుత్వ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రతిఒక్కరికీ కంటిచూపు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా కంటి పరీక్షలు చేయించేందుకు కంటి వెలుగు2 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, డాక్టర్ కోటయ్య, బానోతు సక్కుబాయి, సౌజన్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, షేక్ బీబాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటునాటుకు ఆస్కార్ రావడం హర్షణీయం




వైరా, మార్చి13,(ప్రభాతవార్త): వైరా ఎన్‌టిఆర్ కళాపరిషత్ వైరా మిత్రమండలి సభ్యులు ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి శుభాభినందనలు తెలియజేశారు. నాటునాటు పాటకు బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ పురస్కారం రావడం పట్ల నాగబత్తిని రవి, కట్టా కృష్ణార్జునరావు, షేక్ సోందు సాహెబ్ హర్షం ప్రకటించారు. ఇది తెలుగు చిత్ర పరిశ్రమకే కాకుండా యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు గర్వకారణమని వారు అన్నారు. ఈ పాట రచయిత జయశంకర్ భూపాలపల్లికి చెందిన చంద్రబోస్ ఇది పాడిన హైదరాబాద్ నగరవాసి రాహుల్ సిప్లిగంజ్‌లకు రవిచంద్రకు వారు ప్రత్యేకంగా శుభాభినందనలు తెలిపారు. అలాగే మరో గాయకుడు కాలభైరవ, సంగీతం అందించిన కీరవాణి, చిత్ర దర్శకుడు రాజమౌళి, హీరోలు రామ్‌చరణ్, జూనియర్ ఎన్‌టిఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు వారి పేరు ప్రతిష్టలను విశ్వ సినీ వేదికపై చాటిచెప్పిన ఆర్ఆర్ఆర్ చిత్ర బృందాన్ని ఎన్‌టిఆర్ కళాపరిషత్ వైరా మిత్రమండలి సభ్యులు నూతి వెంకటస్వామి, సత్యనారాయణ, డివిఎస్.నారాయణ, షేక్ పాషా, డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఏడునూతల బుచ్చిరామారావు, పూరుకొండ వెంకటేశ్వరరావు, దాసరాజు కుటుంబరావు, అయిలూరి సత్యనారాయణరెడ్డి, నూకల ప్రసాదరావు, గింజుపల్లి జనార్ధన్, నాగబత్తిన భాస్కర్‌రావు, సంపసాల వరదరాజు ప్రశంసించారు.

## ఉచిత విద్యుత్ పథకం వర్తింపచేయండి

**లాండ్రి దుకాణదారులు ఎమ్మెల్యేకు వినతి**



వైరా, మార్చి13,(ప్రభాతవార్త): అర్హులైన మాకు సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకం ద్వారా తాము లబ్ధి పొందడం లేదని ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ లాండ్రీ దుకాణదారులు సోమ వారం వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన లాండ్రి దుకాణదారులు గరిడేపల్లి వెంకటనారాయణ, భువనగిరి వెంకటేశ్వర్లు తాము ఎన్నో ఏళ్ళుగా లాండ్రి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టినన ఉచిత విద్యుత్ పథకానికి దరఖాస్తు చేసుకున్నామని విద్యుత్ స్థంభాలు దూరంగా ఉన్నాయని కారణంతో విద్యుత్ అధికారులు తమకు ఈ పథకం వర్తింపచేయడం లేదని గోడు వెల్లబుచ్చారు. గత 18 నెలలుగా బొగ్గులు కొనుక్కొని లాండ్రి దుకాణం నడుపుతున్నామని, సమస్యను పరిష్కరించాలని కోరారు. అంతేగాక మా కాలనీలో సిసి రోడ్డు లేక అవస్థలు పడుతున్నామని సిసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## మున్సిపల్ కార్మికులకు పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలి



వైరా, మార్చి13,(ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలని సోమవారం ఖమ్మంలో జరిగిన గ్రీవెన్స్‌లో సిపిఐ నాయకులు యర్రా బాబు, ఏఐటియుసి మున్సిపాల్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, వైరా మండల సిపిఐ కార్యదర్శి యామాల గోపాలరావు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు కార్మికులకు రావాల్సిన ఏరియర్స్ సొమ్మును వెంటనే చెల్లించాలని, కనీస వేతనం రూ.24వేలు పెంచాలని అదనపు కలెక్టర్ మొగిలి స్నేహలత, జాయింట్ కలెక్టర్ రఘునందన్‌రావుకు తెలిపారు. ఈ సందర్భంగా యర్రా బాబు మాట్లాడుతూ ఏళ్ళు గడిచినా సిబ్బంది సమస్యలు పరిష్కారం కావడం లేదని, 11వ పిఆర్‌సి ప్రకారం 2021లో విడుదల చేసిందని, 2022 జనవరి 26న మరో జీవో నెంబర్‌ను మున్సిపాల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వారికి 30% ఫిట్‌మెంట్ చెల్లించాలనివ, 11వ పిఆర్‌సి విడుదల చేసిన నాటి నుండి నేటి వరకు ఇచ్చిన ఆదేశాలను వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కార్మికులు కోపెల మధు, పి.లక్ష్మయ్య పాల్గొన్నారు.

## నవోదయ కోచింగ్ పిల్లలకు అల్పాహారం



వైరా, మార్చి13,(ప్రభాతవార్త): వైరాలోని గుట్టబడి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 50 మంది పిల్లలకు నవోదయ కోచింగ్‌ను ప్రధానోపాధ్యాయులు నాగబత్తిన భాస్కర్‌రావు అందిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలకు ప్రతిరోజు సాయంత్రం అల్పాహారం పండ్లను, స్నాక్స్ అందిస్తున్నారు. దాతల ద్వారా వీరికి ప్రతిరోజు స్నాక్స్, పండ్లను అందించడం పట్ల నాగరాణి క్రియేషన్స్ మాదినేని నాగరాణి అభినందనలు తెలియజేశారు. 50 మంది పిల్లలకు సోమవారం ఆమె పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## గుడి నిర్మాణానికి పొంగులేటి విరాళం



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 13
సింగరేణి మండలం ఈక్యాతండాలో శ్రీహనుమంతుడి గుడి నిర్మాణ పనులకు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం రూ. 25వేల నగదును కమిటీకి విరాళంగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి ఆర్ధిక సహాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉ oదని, నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కమిటీ సభ్యులను కోరారు. ఆర్థిక సహాయం అందజేసినందుకు గ్రామస్తులు పొంగులేటికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్మ డి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండి హనీఫ్, ఎస్‌కు మజీద్‌పాషా, సైదిరెడ్డి వెంకటరెడ్డి, భూక్యా మున్నా, భూక్యా రమేష్, లాకావత్ బీముడు, భూక్యా వీరన్న, అజ్మీర మోహన్, బూక్యా నరేష్, గుగులోతు రాములు పాల్గొన్నారు.



## ఓణీల వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ నేతలు

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 13
సింగరేణి మండలం సీతారాంపురంకు చెంది. ఈసం నరసయ్య కూతురు ఓణీల వేడుకకు సోమవారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, బిఆర్ఎస్ నేతలు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, బానోతు రమేష్, చిన్నమడెంపల్లి సర్పంచ్ మొగిలి ఆదినారాయణ,నాయకులు మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, సొసైటీ డైరక్టర్ మర్స కట్లరోశయ్య, మార్కెట్ కమిటి డైరక్టర్ వాంకుడోతు నరేష్, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు




## ప్రమాదకరంగా మారిన రహదారి మార్గం

**-రహదారి పక్కనే బండరాళ్లు-పట్టించుకోని అధికారులు**

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 13
మాదారం-రొట్టమాకురేవు గ్రామాల మధ్య గల ప్రధాన రహదారిమార్గం ప్రమాదకరంగా మారింది. 6 కిమీ రహదారి మార్గం అసలే కంకరలేచి ప్రమాదకరంగా మారటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. అయితే ఇటీవల చీమలవారిగూడెం సమీపంలో చేను వద్ద పెద్దబండరాయిలను తొలగించి రహదారి పక్కనే వేసారు. ప్రతి నిత్యం ద్విచక్రవాహనాలు ఆటోలు,ట్రాలీలు,కారేపల్లి, ఖమ్మంకు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటాయి. ఈ మార్గం వద్ద ఏదైనా ప్రమాదం జరిగితే భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ మార్గాన్ని అధికారులు చూసినా ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఈ

# ఎండిపోతున్న పంటలను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు



పెనుబల్లి, మార్చి 13, ప్రభాతవార్త

పెనుబల్లి మండలం పెనుబల్లి, గంగదేవిపాడు తదితర గ్రామాలలో ఎండిపోతున్న డాల్వా, యాసంగి పంటలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రైతులు, ఇరిగేషన్ శాఖ ఇ ఎన్ సి సిఇ నాగేందర్‌రావుతో కలిసి సోమవారం పరిశీలించారు. పెనుబల్లి రాథోని చెరువు ఆయకట్టు రైతులు రాథోని చెరువుకు లిఫ్ట్ ఉన్నా నీరందటం లేదని రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సిఇ నాగేందర్‌రావు మాట్లాడుతూ రాథోని చెరువు క్రింద ఆయకట్టు గ్రామాలైన గంగదేవిపాడు, పెనుబల్లి, ఎడ్ల బంజర్, రామచంద్రరావు బంజర్ గ్రామాల్లో ఉన్న ఆయకట్టును బట్టి సాగునీరు అందించాలని, మొదటి దశగా ఆయకట్టు ఎక్కువ ఉన్న మినిమం 600 ఎకరాలు పై బడిన గ్రామాలకు ముందుగా నీరందించి 600 ఎకరాల కన్నా తక్కువ ఉన్న గ్రామాలకు సగం భాగాన్ని నీరందించాలని, ప్రతి ఆయకట్టుకు సాగునీరు అందేలా తగు చర్యలు తీసుకోవాలని అప్పటి వరకు ఇంజనీరింగ్ అధికారులు స్థానికంగా నివాసం ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని, నీరు లేక ఎండిపోతున్న సంఘటన మళ్ళీ పునరావృతం అయితే అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాగర్ కాల్వ పరిధిలోని లిఫ్ట్‌ల పర్యవేక్షణపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా పంట పొలాలు చేతికి దక్కే అవకాశం లేదని, రైతులు ఆర్థికంగా నష్టపోతారని సూచించారు. నీటిని సక్రమంగా వినియోగించుకునేలా రైతులను సైతం సమన్వయపరిచేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈ శంకర్‌నాయక్, ఎస్ఈ ఆనంద్‌కుమార్, ఈఈ శ్రీనివాసరెడ్డి, డిఈ రామారావు, జెఈలు కిరణ్, ఇరిగేషన్ సిబ్బంది, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

పెనుబల్లి, మార్చి 13, ప్రభాతవార్త

బీఆర్ఎస్ ఎమ్మెల్సి కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు సోమవారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వియం. బంజర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంతరించిపోతున్న బతుకమ్మలను మరలా బతికించి అందరికీ తెలిసేలా చేసిన వనిత కవిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వియం. బంజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ భూక్య పంతులి, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు, నాయకులు,



కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు, వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

సత్తుపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలోని ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యాలు అందించాలని కంటి వెలుగు మరియు మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయా గ్రామాలలోని ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ కోరారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో సోమవారం మహిళలకు ఉచిత వైద్య శిబిరాన్ని చైర్మన్ మహేష్ ప్రారంభించారు. గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఆర్. ఆవినాష్ ఆధ్వర్యంలో మహిళలకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి దాదాపు 40 మంది వరకు మహిళలు హాజరై బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర సమస్యలపై పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని డా. అవినాష్ తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో కంటి చూపుకు నోచుకోని పేద వర్గాల ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, కంటి వెలుగు కార్యక్రమానికి కంటి చూపు తగ్గినటువంటి వారు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి కళ్ల



అద్దాలు, కంటి ఆపరేషన్‌లు కూడా చేస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత, కౌన్సిలర్ దేవరపల్లి ప్రవీణ్, హెల్త్ సూపర్ వైజర్ నర్సింహారావు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది అరుణమ్మ, కామేశ్వరి, రమాదేవిలు పాల్గొన్నారు.

# జెండా, ఎజెండా లేని గ్యాంగ్ మాటలు నమ్మవద్దు

## పొంగులేటి విమర్శలను తిప్పికొట్టిన చైర్మన్

సత్తుపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:

జెండా మరియు పార్టీ లేకుండా ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సభలు, సమావేశాలు ఏర్పాటు పెట్టి జనాలను రెచ్చగొట్టే గ్యాంగ్ మాటలు నమ్మవద్దని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ మహేష్ మాట్లాడుతూ సత్తుపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పేరుతో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రి ప్రజల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలను విమర్శించడం సరైన పద్ధతి కాదన్నారు. నిన్న మొన్నటి వరకు కేసీఆర్‌ను మరియు కేసీఆర్ పథకాలను పొగిడిన ఈయన పార్టీ మారేప్పటికీ ఆయన మరియు ఆయన



పథకాలు గిట్టడంలేదా అని మహేష్ ఎద్దేవా చేశారు. సత్తుపల్లి పట్టణంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ రూ.100 కోట్లు మంజూరు చేసి సీసీ, మరియు బీటీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టినటువంటి మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబాకర్ తదితర పథకాల గురించి మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పొగిడారని, ఇప్పుడు పార్టీ మారేసరికి ఈ పథకాలను విమర్శించే కన్నా ఓ మారు భవిష్యత్‌లో చేయబోయే పనులు, ప్రజల కోసం అమలు చేసే పథకాలు చెప్పుకోవాలి కానీ ఇటువంటి పథకాలపై విమర్శలు చేయడం దురదృష్టకరమని అన్నారు. గత నాలుగేళ్ల కాలంలో

నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీసుకొచ్చి అభివృద్ధి చేశారని జనం చాలా సంతోషంగా ఉన్నారని, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందిస్తూ జన హృదయ నేతగా ఎమ్మెల్యే సండ్ర పేరు తెచ్చుకున్నారని పెనుబల్లి జెడ్పిటీసీ చెక్కిలాల మోహన్‌రావు, సత్తుపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు అన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబి డైరక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, వనమా వాసు, వేంసూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, ప్రవీణ్, అనీల్, గ్రాండ్ మౌలాలీ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు మైనార్టీ కులాల లబ్ధిదారుల ఎంపిక

సత్తుపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:

మైనార్టీ కులాలకు చెందినటువంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్నటువంటి ఆర్థిక సహాయం కోసమై లబ్ధిదారులను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిక చేయడం జరుగుతుందని ఎంపిడీవో సీహెచ్. సుభాషిణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామ పంచాతీలలో ఉన్నటువంటి మైనార్టీ కులాలకు చెందిన వారు మైనార్టీ కార్పొరేషన్ తరుపున ఎంపిక చేసే ఈ కార్యక్రమానికి మంగళవారం ఉదయం 10.30 గం॥ మండల పరిషత్ కార్యాలయానికి రావాలని ఆమె కోరారు.

# సత్తుపల్లి వార్త

## ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



కల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త

తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సి కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన కల్లూరులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలను బతుకమ్మ పండుగ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన వనిత కవితమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, రై.స.స. మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, నాయకులు యాకుబ్ అలి, మేకల కృష్ణ, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్‌లు రావి సూర్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉబ్బన వెంకటరత్నం, తడికమళ్ళ సామేలు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ బాణోత్ బాలు, అజ్మీరా జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తడిచెత్త, పొడిచెత్త నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలి




కల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త

కల్లూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు స్వచ్ఛభారత్ మిషన్ ఫేజ్-2 శిక్షణా కార్యక్రమం సోమవారం ఎంపిపి బీరవల్లి రఘు అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణలో ముఖ్యంగా పొడిచెత్త, తడిచెత్త నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడటం, ప్లాస్టిక్‌ను నివారించడం, గ్రామాలలో మరుగుదొడ్లు, సింగిల్ పిట్ ఉన్న చోట ట్విన్ పిట్స్ ఉండేలా చేయడం, వర్షపు నీటిని, గృహాలలో ఉపయోగించిన నీటిని ఇంకుడు గుంటల ద్వారా ఇంకేలా చేసి, భూగర్భ జలాలను పెంపొందించేలా చేయడం తదితర విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏపిడి పి. వెంకటరావు, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ నెల్లూరు అనూప్, మండల పంచాయితి అధికారి పి. వీరస్వామి, ఏపిఓ హేమమాలిని, ఏపిఎం వెంకట రామారావు, ఇసి, టిఏ, సర్పంచ్‌లు, పంచాయితీ సెక్రటరిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

పెనుబల్లి, మార్చి 13, ప్రభాతవార్త



లంకపల్లి గ్రామానికి చెందిన మువ్వా లక్ష్మీకాంతమ్మ ఇటీవల మృతిచెందగా సోమవారం ఆమె దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిటిసి బెల్లంకొండ చలపతి, ముత్తుం పురుషోత్తం, తెల్లగొర్ల జనార్ధన్, గాయం వెంకటేశ్వరరావు, తాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫాసిస్టు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

*నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*

దేశంలో పెరుగుతున్న ఫాసిస్టు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హల్ నందు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తోన్నాయని ఆయన విమర్శించారు. నాటి నైజాం సర్కార్‌ను ఎదిరించి పోరాడిన గడ్డ ఖమ్మం జిల్లా అని ఆయన చెప్పారు. 1931లో ఆల్ ఇండియా స్దాయిలో ఏర్పాటయిన రైతు కూలీ సంఘం నేటి వరకు అనేక పోరాటాలు చేస్తూ బలమైన రైతు కూలీ సంఘంగా రాష్ట్రంలో నిర్మాణమైందని ఆయన చెప్పారు. 1967లో నక్సల్బరీ పోరాటం దేశ చరిత్రకు ఒక దిక్సూచి అయ్యిందని, ఆపోరాటం, గోదావరి లోయ



ప్రతిగటన సాయుధ పోరాటంలో ఖమ్మం జిల్లా కీలకంగా ఉందని ఆయన అన్నారు. 1973 భూసంస్కరణల చట్టం తీసుకొచ్చి కనీసం రెండు లక్షల వ్యవసాయ భూమి కూడా ప్రభుత్వం పంచలేదని ఆయన చెప్పారు. గోదావరి లోయ పోరాట స్పూర్తితో చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలో అయిదు లక్షల ఎకరాల భూమిని పేదలకు, ఆదివాసిలకు పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. జయంతి గోష్ కమిటీ, స్వామినాధన సిఫారస్‌లను పాలక ప్రభుత్వాలు నేటి వరకు అమలు చేయటంలో ఘోరంగావిపలమైనాయని ఆయన ఆరోపించారు. దేశంలో ఆత్మహత్యలలో రాష్ట్రం నాల్గవ స్దానంలో ఉందని ఆయన చెప్పారు. అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు



శ్రీసీతారామ ఫంక్షన్‌హల్ నుంచి స్దానిక పిఎస్సార్ సెంటర్ వరకు నినాధాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బజ్జూరి వెంకటరామిరెడ్డి, సిపిఐఎంఎల్ న్యూడెమక్రసీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఆవునూరి మధు, న్యూడెమక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాదు, ఏఐకేఎంఎస్ జిలా కార్యదర్శి వై.ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి పోలెపొంగు నాగయ్య, ఉపాధ్యక్షులు ఎస్‌కే.ఖాసిం, రామస్వామి, నాయకులు వెంకన్న, కోలా లక్ష్మీనారాయణ, ఎస్‌కే.రహీం, దాట్ల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




## యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

*నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*



ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని, గత ఫిబ్రవరి నెల వేతనాలు నేటి వరకు జమ కాకపోవడం పట్ల టిఎస్ యుటిఎఫ్ ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి కమిటీల ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు సోమవారం నేలకొండపల్లి లోని ఎస్‌టివో కార్యాలయం ముందు నిరసన ధర్నా ఆంధోళన చేపట్టారు. ఈ-కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులు అన్నింటిని చెల్లించాలని కోరుతూ వారు నినాధాలు చేసారు. అనంతరం ఎస్‌టివో కార్యాలయం అధికారికి వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి టి.గురవయ్య, కోశాధికారి షేక్.నవాబ్‌సాహెబ్, మైత్రి, ముదిగొండ మండల కమిటీ అధ్యక్షుడు వాసం రాంబాబు, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, కార్యదర్శులు జ్యోతి, రాములు, ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్‌పర్సన్ బాధ్యులు వి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియేట్ పరీక్షలను పకడ్బందీగా జరపాలి

*నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*

ఈ నెల 15వ తేదీ నుంచి జరుగనున్న ఇంటర్మీడియేట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని, పరీక్షల సమయాలలో విద్యార్ధులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. విద్యార్ధులకు సకాలంలో హల్ టిక్కెట్‌లను ఇవ్వాలని, ప్రయివేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్ధులకు హల్ టిక్కెట్‌లు ఇవ్వకుండా ఇబ్బంది పెడితే ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. సోమవారం నేలకొండపల్లి నందు పిడిఎస్‌యు ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పిడిఎస్‌యు మండల అధ్యఓఉడు ఉపేందర్, కార్యదర్శి రామకృష్ణ, నాయకులు గణేష్, విజయ్, రమేష్, నవీన్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు సిబ్బందికి సన్మానం

*నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామం నందు స్దానిక పిహెచ్‌సి ఆధ్వర్యంలో దాదాపు 37 రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య సిబ్బందికి సోమవారం ఇక్కడి కంటి వెలుగు క్యాంప్ నందు ఘనంగా సన్మానించారు. కంటి వెలుగు లక్షాలను వైద్య సిబ్బంది పూర్తి చేసినందుకు మండల అధికారులు, వైద్యులు ప్రత్యేకంగా అభినందించారు. వైద్య సిబ్బందిని శాలువాలు కప్పి వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంపివో శివ, ఎస్సై కే.స్రవంతి, స్దానిక సిహెచ్‌సి వైద్యాధికారి కే.రాజేష్, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రవణ్‌కుమార్, డాక్టర్ మణిబాబు, పిఎంవోవో ప్రవీణ, గ్రామ



పంచాయతీ కార్యదర్శి దేవేందర్, పిహెచ్‌ఎన్ చావ దుర్గ, హెచ ఇవోలు చంద్రశేఖర్, వీరన్న, వైద్య సిబ్బంది జ్యోతి, నాగమణి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళా మృతి

*కారేపల్లి ప్రభాతవార్త:*





సింగరేణి మండలం పరిధిలో గల దుబ్బ తండాకి చెందిన తెజావత్ కవిత(36) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం దుబ్బ తండ గ్రామానికి చెందిన తేజావత్ కవిత అదే గ్రామానికి చెందిన బానోత్ పాంటీ అనే మహిళకు ఈనెల 8వ తేదీన స్వల్ప వివాదం ఏర్పడింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన తండా పెద్దమనిషి ఆంగోతి శ్రీరామ్ ఇరువురిని పిలిపించి తేజావత్ కవిత ప్యాంట్‌పై దాడికి పాల్పడినందుకు రూ.50వేలు జరినామా చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో సాయంత్రం ఇంటికి చేరుకున్న మృతురాలు మనస్ధాపనతో రాత్రి 8 గంటల సమయంలో గడ్డి మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. ఆమెను గమనించిన సోదరుడు బజ్జ ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్య చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. కవిత ఆత్మహత్యకు ఆంగోతి శ్రీరామ్, పాంటీ అనే మహిళ కారణమని వారిపై చర్య తీసుకోవాలని మృతురాలి సోదరడు తేజవత్ బజ్జ ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కారేపల్లి ఎస్ఐ పి.రామారావు తెలిపారు. గ్రామాల్లో పెద్ద మనుషులు పంచాయతీల రూపంలో జరిమానాలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రిజిస్ట్రేషన్‌కు మీసేవా కేంద్రాల్లో రుసుము చెల్లించాలి

*మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త:*

జి ఓ నెంబర్ 59కింద రిజిస్ట్రేషన్‌కు తప్పనిసరిగా మీసేవాకేంద్రాల్లోనే రుసుము చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మీసేవా కేంద్రాల్లో ఒకేసారి రుసుము చెల్లిస్తే వారికి 5శాతం మినహాయింపు ఉంటుందన్నారు.

## ప్రతిఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

*కురవి,మార్చి13,ప్రభాతవార్త:*

కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించు కోవాలని ఆత్మ చైర్మన్ తోట లాలయ్య అన్నారు. సోమవారం స్టేషన్ గుండ్రాతిమడుగులో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి పరీక్షలుచేసిఅవసరమైనవారికి అద్దాలు, శస్త్ర చికిత్సలు చేయిస్తుందన్నారు.

## సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై నాగరాజు

*ముదిగొండ,మార్చి 13, ప్రభాతవార్త :*



ఖమ్మం రూరల్ సర్కిల్ ఇన్సిపెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డిని సర్కిల్ కార్యాలయంలో ముదిగొండ ఎస్సై తోట నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం సోమవారం అందజేశారు.

## ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని కలిగి ఉండాలి



*మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరు భక్తిబావాన్ని కలిగి ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని రజాలిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయాన్ని ప్రారంభించారు. ముత్యాలమ్మతల్లిని మనం ఆరాదిస్తే తల్లి మన గ్రామాన్ని కాపాడుతుందని, కోరిన కోర్కెలు తీర్చేతల్లి ముత్యాలమ్మతల్లి అన్నారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసేతల్లి అని కొనియాడారు. ఎలాంటి వ్యాదినుండైనా తల్లి కాపాడుతందని ప్రజల ప్రగాఢంగా నమ్ముతామని అలాంటి తల్లి ఆలయాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి,కౌన్సిలర్ బాలునాయక్, ఎలేందర్, ప్రభాకర్, దారవత్ బాలు,యాకన్న, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 25న జరిగే బహిరంగసభను జయప్రదం చేయండి




*నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*

కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మలోన్మాద విధానాలను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17న హనుమకొండ నుంచి చేపట్టనున్న జనచైతన్య యాత్రలో భాగంగా ఈ నెల 25వ తేదీన నేలకొండపల్లి నందు జరుగనున్న భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన నందు మండల సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం పార్టీ జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ బిజేపి, ఆర్ఎస్ఎస్ మనువాద సిద్దాంతాన్ని ప్రజల పై బలవంతంగా రుద్దేందుకు కుట్ర చేస్తోందని ఆయన విమర్శించారు. కులం, మతం పేరిట విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు. బిజేపి అనాగరిక చర్యల నుంచి దేశ ప్రజలను కాపాడేందుకు సిపిఎం పార్టీ చేపట్టిన జన చైతన్యయాత్రలో రైతులు, కూలీలు, కార్మికులు, మేధావులు, కవులు, కళాకారుల, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, కట్టెకోల వెంకటేశ్వర్లు, సిరికొండ ఉమామహేశ్వరీ, డేగల వెంకటేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, శీలం అప్పారావు, నర్సయ్య, చింతల భాస్కర్, బలుసు ప్రమీల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్ల పట్టాలు

**- జీవో నెం. 58,59 పొడిగింపు..**

**మళ్లీ దరఖాస్తు చేసుకోండి**

**- పలు డివిజన్లలో పేదలకు పట్టాలు**

**పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ**



ఖమ్మం కార్పొరేషన్, మార్చి 13 ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్ల పట్టాలు అందుతాయని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం నగరంలోని 18వ డివిజన్ రామకృష్ణ నగర్‌లో పలు డివిజన్ పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో నెం. 58,59ని పొడిగించామని, రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మంలోనే మొదటిగా ఈ జీవో క్రింద పెద్ద ఎత్తున్న పట్టాలు సిద్ధం చేసి పంపిణీ చేశామన్నారు. మునుపెన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలు ప్రభుత్వ స్థలాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న నివాసాలకు వారికే ఈ పథకం ద్వారా శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేదలకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో క్యాబినేట్‌లో మంత్రులంతా కలిసి జీవో నెం. 58,59ని పొడిగించాలని కోరగా సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి ఈ జీవోను పొడిగించారని అన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకోని వారు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోనే 2వేల మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి పేదలకు అందజేశామని, ఇళ్లు రాని వారికి, సొంత స్థలం ఉన్నవారికి ప్రభుత్వం తరపున 3 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో ఒకప్పుడు త్రాగునీటి కొరత ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పకడ్బందీ ప్రణాళికతో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నా మని తెలిపారు. ఎన్నికలు వస్తుండడంతో ఖమ్మంలో కొంతమంది నాయకులు బయలు దేరారని, వారికి ఎలాంటి ఎజెండా లేకుండా కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే మాట్లాడుతూ ప్రజలు తప్పుదోవ పట్టిస్తున్నా రన్నారు. సీఎం కేసీఆర్ గురించి కొంతమంది అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని, కేసీఆర్ మెక్ పట్టుకుంటే కల్లబొల్లి మాటలు చెబుతారని అంటున్నారని, ఇలాంటి మాటలు చెబితే నేడు రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లాంటి అనేక పథకాలు వచ్చేవా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మళ్లీ గెలుస్తారని, హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అనేక అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా చూసుకొని ఎంత అద్భుతంగా అమలు అవుతున్నాయో చూసి ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. ఖమ్మంజిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతుందని, బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూడాలంటే తప్పకుండా కంటి వెలుగులో పరీక్షలు చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కళ్లద్దాలు పెట్టుకుని చూడాలని అన్నారు. ఖమ్మం ప్రజలందరికీ పూర్తిస్థాయిలో న్యాయం జరిగేదాకా ఖమ్మాన్ని వీడేది లేదని, ఎవరికి ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మందదపు లక్ష్మీ మనోహర్, పల్లా రోజ్‌లీనా, ఆళ్ల నిరీషా అంజిరెడ్డి, షేక్. మక్బూల్, వెంకటేశ్వర్లు, వెంకన్న, తహశీల్దార్ శైలజ, ఆర్డీసీ కృష్ణ పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు విద్యార్థుల్లో మనోధైర్యం నింపండి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



భద్రాచలం ప్రభాతవార్త:

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ఆశ్రమ పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులలో మనోధైర్యం నింపి పరీక్షలు బాగా రాసే విధంగా ఇప్పటినుండే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో ఎక్కువ శాతం పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాది పెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి రుణాల కొరకు, వ్యవసాయానికి సంబంధించిన కరెంటు, మోటార్లు, బోరు కొరకు, ట్రాక్టర్ ద్వారా సబ్సిడీ రుణాల కొరకు, ప్రభుత్వ, ప్రైవేఠ రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణ నేర్పించుటకు కొరకు, చేపల సొసైటీలు ఏర్పాటు చేసుకుని చేపలు పట్టి జీవనాధారం పెంపొందించుకోవడానికి సొసైటీల రిజిస్ట్రేషన్ కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్స్, గొర్రెల రుణాల కొరకు, మారుమూల గిరిజన గ్రామాలలో త్రీఫేస్ కరెంటు సదుపాయం కల్పించుట కొరకు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల నెలకొల్పుకొని తాము జీవించడమే కాక పదిమంది కుటుంబాలకు జీవనోపాధి కల్పించడానికి సబ్సిడీ రుణాలు ఇప్పించు కొరకు, కులాంతర వివాహానికి సంబంధించిన ఆర్థికపరమైన ప్రోత్సాహం ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించు కొరకు, ఇతర జీవనోపాధి ద్వారా తమ కుటుంబాలను పోషించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో తీసుకున్న అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్‌లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ(జనరల్)డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఎస్ఓ సురేష్‌బాబు, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏపీఓ(పవర్) మునీర్ పాషా, ఏసీఎంఓ రమణయ్య, ఏడీ అగ్రికల్చర్ భాస్కర్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐటీడీఏలోని వివిధ విభాగాలకు చెందిన నాగభూషణం, రామ్‌దాస్, దుర్గయ్య, బాలమల్లు, రాజాచార్యులు, వెంకటేశ్వర్లు, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంటౌన్/కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## శభాష్ బానోత్ జ్యోతి

**- అభినందించిన కలెక్టర్ అనుదీప్**

లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 - ప్రభాతవార్త:



అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలిగా జ్యోతి అందించిన సేవలు అమోఘమని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. అడవి బిడ్డలు అక్షర జ్ఞానాన్ని నేర్పుతూ అధికారులు చేత ఎన్నో మన్ననలను పొందడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంచేత ప్రత్యేక గుర్తింపును పొంది రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందిన బానోత్ జ్యోతి సేవలు జిల్లాకు గర్వకారణమని అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమళ్ల పంచయతీ గంగమ్మకాలనీలో ఉన్న ఛత్తీస్‌గఢ్ వలస గొత్తికోయ పిల్లల మినీ అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ప్రతీ ఒక్కరూ జ్యోతిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అదే విధంగా ఆర్ఎంవో డాక్టర్ రవిబాబు కూడా ఆమెను అభినందించారు. ఈకార్యక్రమంలో డీడబ్ల్యూవో స్వర్ణలత లెనీనా, పాల్వంచ రూరల్ సీడీపీవో కనకదుర్గ పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి**

ఖమ్మం, మార్చి 13 ప్రభాతవార్త:



గ్రీవెన్స్‌డే లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిం చాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి అన్నారు. సోమవారం ఐడీవోసీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్‌తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వేంసూరు అమ్మపాలెం నుండి ఎ. నాగేశ్వరరావు తనకు సర్వే నెం.835/అ/ఆలో 0.1500, 842/ఇలో 1.2500 ఎకరాల భూమిలో వరిసాగు చేస్తున్నట్లు, రికార్డుల్లో మార్కెట్ ధర తప్పుగా నమోదు చేశారని పరిశీలించి సరిచేయాలని కోరగా చర్యలకై తహశీల్దార్‌ను ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వి.వి.పాలెంకు చెందిన తగరం వెంకట సత్యనారాయణ తనకు వారసత్వంగా సర్వే నెం. 68/ఇలో 7.5 కుంటల ఇనాం భూమి ఉన్నదని, ఆట్టి భూమిని వేరేవారు వారి సర్వే నెంబర్లో నమోదు చేసుకున్నారని విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించగా చర్యలు తీసుకోవాలని తహశీల్దారుకు సూచించారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలం, మేడిదపల్లికి చెందిన నర్సిరెడ్డి తనకు గల ఎస్ఆర్ఎస్పీ ఓల్డ్ కెనాల్ సర్వే నెం. 309/ఆ/1లో 32 కుంటల భూమిని తొలగించారని, తనకు రైతుబంధు డబ్బులు రావట్లేదని దరఖాస్తు అందజేయగా పరిశీలించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఖమ్మం చర్చి కాంపౌండ్‌కు చెందిన రాంబాని యాదవ్ తనకు ఇళ్ల స్థలం, ఇళ్లు లేదని, ఇల్లు ఇప్పించాలని కోరగా తగిన చర్యలకై తహశీల్దార్‌ను ఆదేశించారు. పెనుబల్లి మండలం, చౌడవరంకు చెందిన కరిష్మా తాను జీఎన్ఎం మెడికల్ పూర్తి చేశానని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం ఇప్పించాలని దరఖాస్తు సమర్పించగా తగిన చర్యలకై జిల్లావైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.